18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 10 డిసెంబర్ 2024 | పేజీలు 13

## వృద్ధులు, దివ్యాంగుల, మహిళ ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి రత్న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వృద్ధులు వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తూ వారి అర్జీలను జిల్లా ఎస్పీ పరిశీలించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేస్తూ వెంటనే సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆన్లైన్ మోసాలు, భూ సమస్యలు, భార్యాభర్తల గొడవలు అత్తారింటి వేధింపులు, తదితర సమస్యలపై సోమవారం మొత్తం 70ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి డిసి ఆర్ బిసిఐ శ్రీనివాసులు ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




మెప్మాలో అడుగడుగునా

# అవినీతి మయం!!

డ్వాక్రా సంఘాల మాటున పుట్టుకొచ్చిన నకిలీలు

- రూ.కోట్లలో కైకర్యం చేసిన వైనం
- పోస్టు వాచ్మెన్...చేసేది సీఓ వృత్తి
- గత వైసీపీ హయాంలో ఓ మున్సిపల్ మహిళా ఉద్యోగి అవినీతి బాగోతం
- మామూళ్లు ఇస్తే నకిలీ గ్రూపులకు సైతం భారీ రుణాలు
- నిజమైన గ్రూపులకు రుణాలంటే అష్టకష్టాలే!!
- రికవరీలు కాక ఆందోళన బాటలో బ్యాంకర్లు
- ఇది ధర్మవరం మున్సిపాలిటీలో మెప్మా శాఖ దుస్థితి

04



# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

- విజిటింగ్ అవర్స్, భోజన విరామ సమయం బోర్డులను కార్యాలయాలలో ఏర్పాటు చేయాలి
- పీపుల్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ లా అధికారులంతా నడుచుకోవాలి

**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఇంచార్జి డిఆర్ఓ తిప్పేనాయక్, డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 485 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలపై నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా పరిష్కరించేందుకు అవసరమైన

మిగతా 2లో



పేదలకు మెరుగైన

# వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తనిఖీ చేశారు. ప్రతి నెల 9వ తేదీన ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కింద గర్భిణీ స్త్రీలకు అందించే భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేయడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే స్వచ్ఛందంగా పసుపుల బ్రదర్స్ సహకారంతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ బుక్కరాయసముద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు భోజనం వసతి తిరిగి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని గర్భిణీ స్త్రీలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.ఆసుపత్రిలో

మిగతా 2లో



# పప్పూరు మండలంలో పర్యటించిన జేసీ

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పప్పూరు మండలంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని అశ్వర్ధ నారాయణస్వామి ఆలయాన్ని సందర్శించారు. దేవదాయ శాఖ అధికారులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పప్పూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు అవినీతికి పాల్పడితే

# కఠిన చర్యలు తప్పవు

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల.

- ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్ష సమావేశం.
- పేదరిక నిర్మూలన కోసం ఉపాధి హామీ పథకం.
- వైకాపా ప్రభుత్వంలో మాదిరిగా అధికారులు ప్రవర్తించడం సరికాదు.
- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెస్ రాజు




**మడకశిర, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన మరియు వలసల నిర్మూలన కోసం గ్రామీణ ప్రాంతలలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అటువంటి పథకం లో అధికారులు జోక్యం చేసుకోకూడదాని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలతెలిపారు . గత వైకాపా ప్రభుత్వంలో మాదిరిగా పేద రైతుల వద్ద డబ్బులు వసూలు మానుకోక పోతే ఏస్థాయి అధికారి అయినా వారిపై కేసులు నమోదు చేయిస్తామని ఉపాధి హామీ పథకం అధికారులపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పట్టణం లోని జీవనోపాదుల కార్యాలయం లో సోమవారం ఉపాధి హామీ పథకం అధికారులతో వారు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వలసలు ను నివారించి, రాష్ట్రం లో పేదరిక నిర్మూలన చేపట్టడం కోసం ఉపాధి హామీ పథకం

03



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు

# 110 పిటీషన్లు

జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 110 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఎస్బి సిఐలు ధరణీకిశోర్, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గీతా పారాయణంలో ప్రథమ బహుమతి గెలుచుకున్న ఎద్దులపల్లి విద్యార్థి




పామిడి. మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా కేంద్రం లోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన గీతా పారాయణం పోటీలో ఎద్దులపల్లి కి చెందిన విద్యార్థి గీతా పారాయణంలో 6వ అధ్యాయంలోనీ 47 శ్లోకాలు కంటస్థ పరిస్తూ ప్రథమ బహుమతి గెలుచుకున్నది ఈ సందర్భంగా తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి తండ్రి శివలింగయ్య మాట్లాడుతూ మా కూతురు ప్రథమ బహుమతి సాధించడం ఆనందంగా ఉంది అని ఈ గెలుపు వెనకాల పూజ్యులు శివానంద స్వామి గారి కృషి అలాగే సుగుణతరెడ్డి గారి కృషి వల్లే ఇది సాధ్యం అయింది అని తెలిపారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
### -కుందు శ్రీనివాసుల రెడ్డి



పుట్లూరు,మేజర్ న్యూస్ : అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని బిజేపి నాయకులు కుందు శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. పుట్లూరు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.ప్రతి సోమవారం కూడా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి ఫిర్యాదులు అందించడానికి వచ్చిన ప్రజల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.గత 60 వారాల నుండి అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని తెలియజేశారు. దాతలు ఎవరైనా ఇక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించ వచ్చని తెలియజేశారు.శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు, హరినాథ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,రమేష్ శెట్టి,బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సర్వసాధారణం - సర్పంచ్ నిర్మల



కనేకల్లు, మేజర్ న్యూస్ : విధులు నిర్వహిస్తున్న ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని శిశు జీవితంలో ప్రశాంతంగా జీవించాలని మేజర్ పంచాయితీ సర్పంచ్ నిర్మల అన్నారు. కనేకల్లు మేజర్ పంచాయతీ నందు పదవి విరమణ పొందిన మల్లికార్జునను గ్రామ సర్పంచ్ ఫ్లోరెన్స్ నిర్మల సోమన్న, విశ్రాంతి ఉద్యోగి డాక్టర్ సోమన్న పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గతంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తించిన విజయమ్మ, చంద్రశేఖర్, ట్రెజరీ ఉద్యోగి చల్లా కిషోర్ చౌదరి, మొదటి వార్డ్ మెంబర్ నాగభూషణ, కోఆప్షన్ సభ్యుడు శర్మాస్, బి టి రమేష్, పదవీ విరమణ పొందిన మల్లికార్జున కుటుంబ సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ అర్బన్ సీఐ మహానందిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కొత్తగా బాధ్యతలు తీసుకున్న మహానందిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు, పార్లమెంటు సభ్యులు రాయంపల్లి వెంకటేష్ పోరాట సమితి సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం అర్బన్ సీఐ మహానందిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్టి, ఎస్సి అట్రాసిటీ చట్టాలను కఠినంగా అమలు చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా తమ వంతు విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు బాధ్యతలు నిర్వహిస్తానని, అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదని తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, అలాంటి వారు ఎవరైనా వారిని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, నియోజకవర్గ అధ్యక్షులు ఎం మారెన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసుల సంఖ్య పెంచండి
### ఆర్టీసీ ఎం.డికి ఎమ్మెల్యే కాలవ వినతి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : కర్ణాటక సరిహద్దులోని రాయదుర్గం నియోజకవర్గం నుంచి కర్నాటక కు ఆర్టీసీ సర్వీసుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ , స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆర్టీసీ ఎమ్.డీ , రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావుకు సోమవారం విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలోని డీజీపీ క్యాంపు కార్యాలయంలో ఆయన తిరుమల రావును కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా కర్ణాటక-ఆంధ్ర అంతరాష్ట్ర సర్వీసుల విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య కుదరాల్సిన ఒప్పందంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీన్ని సత్వరం పూర్తి చేయాలని కోరారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం పూర్తయితే చాలా బస్సు సర్వీసులు కర్ణాటక, ఆంధ్రాల మధ్య తిరిగి ప్రారంభయ్యే అవకాశాలు ఉంటాయని ఆయన ఆర్టీసీ ఎం.డికి వివరించారు.

రాయదుర్గం నియోజకవర్గం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున ఇక్కడి నుండి ఎక్కువ మంది ప్రయాణికులు పక్క రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళుంటారన్నారు. అయితే గతంలో ఉన్న పలు సర్వీసులను ఇటీవల కాలంలో రద్దు చేసిన కారణంగా చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు లోనవుతున్నారని ఆయన ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో రద్దు చేసిన సర్వీసులను తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రాయదుర్గం డిపో నుంచి గతంలో నడిపిన రెండు కర్నూల్ సర్వీసులు నెం.బి.ఎల్.కె 3, బి.ఎల్.కె 4 లను పునరుద్దరించాలని తెలిపారు. రాయదుర్గం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన ధర్మస్థలం, మంత్రాల యం, కూడ్లిగి సర్వీసులను ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. బెంగళూరు నగరంలో చాలా మంది ఈ ప్రాంత వాసులు వివిధ వృత్తి, ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి రోజు రాయదుర్గం నుంచి బెంగళూరుకు ఎక్కువ సర్వీసులు నడపడం ద్వారా సదరు ప్రయాణికులకు ఎంతో మేలు కలుగుతుందని, అలాగే ఆర్టీసీకి ఆదాయం కూడా పెరుగుతుందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం డిపో నుంచి ప్రస్తుతం నడుపుతున్న బస్సు సర్వీసులను ఏ ఒక్కటి రద్దు చేయకుండా మరిన్నీ అదనపు సర్వీసులను ప్రారంభిస్తే ఏంతో అనుకూలత ఏర్పడుతుందన్నారు. కాబట్టి సదరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోని రాయదుర్గం డిపో అభివృద్ధికి తగిన ఆదేశాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని నెల్లూరు, నంద్యాల,ఒంగోలు పట్టణాలకు ప్రతి రోజు సాయంత్రం వేళల్లో బస్సు సర్వీసులు నడపాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాలకు నేటికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. వారి కోసం ప్రతి గ్రామానికి బస్సు సర్వీసు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం బస్టాండ్ నిర్మాణం జరిగి చాలా కాలమైనందు వల్ల పై కప్పు ఊడిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రయాణికుల సౌకర్యం కోసం కొత్త బస్టాండ్ నిర్మాణం లేదా పూర్తి స్థాయిలో మరమ్మత్తు చేయాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వలక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఆస్పత్రిలోని ఖాళీ స్థలాలను పరిశీలించి కమిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కు వైద్యసేవలు అందించే విషయంలో చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేసి,ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రోగులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించ రాదని ఆసుపత్రిలోని వైద్యులను,అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ దాసరి సునీత,టీడీపీ సీనియర్ నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి,తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీఓ సల్మాన్ రాజ్, డాక్టర్ స్వాతి,మాజీ సర్పంచ్ లు హనుమంత రెడ్డి, లక్ష్మీనారాయణ, ఓబుల్ పతి,రవీంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ జిల్లాలో పాస్ బుక్ సర్వీసెస్ లో ఆత్మకూరు వెనుకబడి ఉందని, దానిని వెంటనే పూర్తి చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ల సమావేశం ఉన్నందున ఫ్రీ హోల్డ్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సర్వీసెస్ ప్రతిరోజు రివ్యూ నిర్వహించి మీ మండలంలో సున్నా ఉండేవిధంగా ఆర్డీవోలు, తహసిల్దార్లు చూడాలన్నారు. జిల్లాలోని మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఉన్న అందరూ అధికారులు మీ కార్యాలయాలకు వచ్చే వ్యక్తులకు, ప్రజాప్రతినిధులను గౌరవించే విధంగా నడుచుకోవాలన్నారు. మీ కార్యాలయానికి వచ్చే వ్యక్తితో మీ కిందిస్థాయి వ్యక్తితో కాకుండా మీరే మాట్లాడే విధంగా చూడాలన్నారు. అధికారుల దగ్గరకు వచ్చే అర్జీదారునికి వారి సమస్యను విని ఏ స్థాయిలో ఏ అధికారి దగ్గర వాటి సమస్య పరిష్కారం అవుతుందో వారి వద్దకే పంపాలని, కాలయాపన చేయకుండా వారికి దిశ నిర్దేశము చూపి వారి సమస్యను పరిష్కరించే దిశగా చిత్తశుద్ధితో అధికారులందరూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఎల్డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలిం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్లనాయక్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి
### ఖాళీ బిందెలతో మహిళలు సచివాలయం ముందు నిరసన



కూడేరు, మేజర్ న్యూస్ : త్రాగునీటి సమస్యపై కుడేరు మండలం పి నారాయణ పురం గ్రామ సచివాలయం వద్ద త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని సోమవారం మహిళలు కాలి బిందెలు తీసుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ తాలూకా కార్యదర్శి కామ్రేడ్ జె మల్లికార్జున పాల్గొని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. వారం రోజు లోపల శ్రీ కొల్లాపూర్ అమ్మ కట్ట వద్దనున్న 30కుటుంబాలకు తాగునీటి సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామంలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న 30కుటుంబాలు కూడా సచివాలయం దగ్గర ఉన్నటువంటి ట్యాప్ని ఉపయోగించుకొని ఇక్కడే వారి దినకృత్యాలు కొనసాగిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.నారాయణపురం గ్రామం ప్రజలు తలారి రామాంజనేయులు, కుమ్మతి చెన్నకేశవరెడ్డి, లాలీ గోపాల్, లాలి రామాంజనేయులు, లాలి రామప్ప, లాలి సాయి, తలారి అక్కమ్మ, లాలి ముత్యాలమ్మ, కుమ్మితి ఆదిలక్ష్మి, లాలి పెద్దయ్య, తలారి హనుమంతరాయుడు, కొల్లక్క, తలారి రామాంజనమ్మ, డిష్ రామాంజనేయ రెడ్డి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రామసాగరం గ్రామంలో రెవెన్యూ సదస్సు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గ్రామాలలో భూ సమస్యల పరిస్కారం కోసం రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సి షర్మిల పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో తహసీల్దార్ సి.షర్మిల అధ్యక్షత రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు హాజరయ్యారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందని, ఈ రెవెన్యూ సదస్సులో తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని, అధికారులు నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని, భూ కొలతలు తేడాలు, సర్వే నంబర్లు తేడాలు, సర్వే నంబర్ లో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే రికార్డులలో నమోదైన తప్పులు, అసైన్డ్, చుక్కల భూములు వంటి వాటిపై వినుతులు తీసుకొని పరిష్కారం చూపుతామని, రెవెన్యూ సదస్సులో గ్రామానికి సంబంధించిన భూ సమస్యల పరిష్కరించమని 13 అర్జీలు వచ్చాయని వాటికి పరిష్కారం చూపుతామని తహసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణమ్మ, ఆర్.ఐ రమా దేవి, టిడిపి నాయకులు, వీఆర్వో ఏర్రిస్వామి సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, వీఆర్ఏలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డ ఆరోగ్యం సురక్షితం

## గర్భవతులు క్రమంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే...

**-వైద్యాధికారి డాక్టర్ తేజస్వి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే, తల్లి బిడ్డ ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. నియోజకవర్గంలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మొలక బాల రామాంజనేయులు అధ్యక్షత వహించగా, సర్పంచ్ మోనాలిసా, తెదేపా వజ్రకరూర్ మండల కన్వీనర్ నూతేటి వెంకటేశులు, మాజీ సర్పంచ్ దస్తగిరి, ఎస్సై నాగ స్వామి, ఉప తహశీల్దార్ నరేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు చాపిరి ఎర్రి స్వామి, తిమ్మప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి హాజరైన గర్భవతులకు ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్ సౌజన్యంతో, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు దగ్గరుండి ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన గర్భవతులకు వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలపై అవగాహన కల్పించారు. గర్భవతులు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే మేలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకుంటే ఖనిజ లవణాలు, విటమిన్లు లభ్యమై తల్లి బిడ్డ క్షేమంగా ఉండే అవకాశం ఉందన్నారు. తల్లి బిడ్డ



క్షేమంగా ఉండాలంటే క్రమం తప్పకుండా పోషకాహారంతో పాటు మానసిక ప్రశాంతత అవసరమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లభించే ఉచిత సేవలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించుకుంటే అన్ని విధాల శ్రేయస్కరమని గుర్తు చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ గర్భవతి సమయం లో రక్తహీనత ఏర్పడకుండా రక్తం అభివృద్ధి చెందడానికి కావలసిన ఆహార పదార్థాలను ముఖ్యంగా అంగన్వాడి కేంద్రం లభించే పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని తెలిపారు. సమావేశం అనంతరం ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్ సహకారంతో ఏర్పాటు చేసిన భోజనాన్ని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది గర్భవతులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, ఆర్ఐ అశ్వర్థ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి లు గర్భవతులు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీల్లో

# సాయి విజ్ఞాన్ విద్యార్థిని ప్రతిభ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గీతా జయంతి ఉత్సవాల సందర్భముగా తిరుమల తిరుపతి దేవస్థానములు- తిరుపతి హిందూ ధర్మప్రచార పరిషత్తు, ఉమ్మడి అనంతపురము జిల్లా వారు ఆదివారం శ్రీమద్భగవద్గీతా కంఠస్థ పోటీలు, టి.టి.డి. కళ్యాణమండపం లో నిర్వహించారు. ఇందులో సాయి విజ్ఞాన పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.జ్ఞాన కీర్తి పాల్గొని జిల్లా వారిగా మొదటి బహుమతి గెలుపొందింది. విద్యతో పాటు ధార్మిక పోటీలో పాల్గొనడానికి ప్రోత్సహించిన పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్య రామ్, అధ్యపక బృందానికి ఎస్.జ్ఞానకీర్తి తల్లిదండ్రులు ధాన్యవాదాలు తెలిపారు. సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తరపున జ్ఞానకీర్తి ని వారి తల్లిదండ్రలను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడుకు తీవ్ర గాయాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మండలంలోని కరిడికొండ గ్రామ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై సోమవారం కారు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన వివాస్ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. బాల ప్రకాష్, దివ్వ దంపతులు కుమారుడు వివాస్ తో కలిసి కరీంనగర్ నుండి హైదరాబాద్‌కు కారులో ప్రయాణిస్తుండగా కరిడికొండ గ్రామ సమీపంలో ప్రమాదం శాత్తు కారు అదుపు తప్పి బోల్తా పడటంతో వివాస్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన బాలున్ని గుత్తి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తామన్నారు.

## పకడ్బందీగా సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ : ఎన్నికల అధికారి సుధాకర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని శిర్పి శ్రీరంగా పురం గంగవరం మూడుచెరువుల సాగునీటి సంఘాల ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సాగునీటి ఎన్నికల అధికారి సుధాకర్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఓఆర్ డి నాగేశ్వర శాస్త్రి ఎన్నికల నిర్వహణపై ఎన్నికల అధికారులకు, వీఆర్వోలు సెక్రటరీలకు అవగాహన కల్పించారు. అనంతరం సమావేశంలో మాట్లడుతూ మండలంలో శ్రీరంగపురం గంగవరం శిర్పి చెరువు ల ఆయకట్టుదారుల సంఘాల ఎన్నికలు ఈ నెల 11వ తేది నోటిఫికేషన్, 14వ తేదీన ఎన్నికలు అదే రోజు లెక్కింపు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణ మీద వీఆర్వోలకు సెక్రెటరీ అవగాహన సదస్సు నిర్వహించారు.

అధికారులు అవినీతికి పాల్పడితే

# కఠిన చర్యలు తప్పవు

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రారంభించారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో మాదిరిగా అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. అధికారులు గతంలో చేసిన పనులకు బిల్లులు పెడుతున్నాం ్న్నారు. పనులు జరగకపోయినా బిల్లులు పెట్టడం సరికాదని జీవో నంబర్ 52 ప్రకారం లక్షకు మించి అవినీతి చేస్తే కేసును నమోదు చేయిస్తామని అధికారులనువారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఉపాధి హామీ పథకం అధికారులు, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, భక్తర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని టి.కొత్తపల్లి గ్రామ సమీపంలో సుబ్బమ్మ అనే మహిళ సోమవారం అత్మహత్యయత్నంకు పాల్పడినట్లు తెలిపారు. నెల్లూరు జిల్లా పామూరుకు చెందిన సుబ్బమ్మ, శ్రీనివాసులు దంపతులు జీవనోపాధి కోసం గుత్తి మండల టి.కొత్తపల్లి గ్రామ సమీపంలో ఉన్న బొగ్గులా ఉత్పత్తి కేంద్రంలో పనులు చేసుకొంటు జీవనం సాగిస్తున్నారన్నారు. కాగా కుటుంబ సమస్యలు కారణంగా మనస్థాపానికి గురైనా మహిళా ఎవరులేని సమయంలో పురుగుల మందు తాగి అత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు గుత్తి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్కమ్మ గార్ల దేవాలయంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కరుట్ల పల్లి గ్రామం, అక్కమ గార్ల దేవాలయం నందు సోమవారం మాజీ డిసిఎంఎస్ సోమర జయచంద్ర నాయుడు సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పయ్యావుల వెంకట నారాయణప్ప జ్ఞాపకార్థం కరుట్లపల్లి అక్కమ్మ దేవాలయం ముందర భక్తుల కోసం సిమెంటు బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ సోమర జయచంద్ర నాయుడు, మాధవరెడ్డి, వెంకటస్వామి, కృష్ణయ్య, గోపాలు, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

## మరుట్ల-2లో వరస చోరీలతో బెంబేలెత్తుతున్న రైతన్నలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల-2 గ్రామంలో వరుస చోరీలతో రైతన్నలు బెంబేలెత్తినారు. ఇటీవల మరుట్ల మూడవ కాలనీ లో చోరీ ఘటన మరవకముందనే ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం కాపర్ వైర్ల చోరీతో రైతులు వ్యవసాయని కొనసాగించలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నాడు మరుట్ల-3 లో ట్రాన్స్ఫార్మర్ల ను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ని చోరీ చేసిన ఘటన మరొక ఉందనే మరుట్ల-2 లో డిసెంబర్ 1న మూడు ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి అందులోని 100 కేజీల కాపర్ ను దొంగలించారు. ధ్వంసానికి గురైన ట్రాన్స్ఫార్మర్ పునర్దించకనే మరి అదే మరుట్ల-2 లో ఆదివారం రాత్రి మరో ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి అందులోనే కాపర్ వైర్లను దొంగలించి దొంగ మార్కెట్లకు తరలించి సొమ్ము చేసుకోవడానికే ఈ ట్రాన్స్ఫర్ ల వరస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు స్థానిక రైతులు వాపోయారు. విద్యుత్ తీగల కు కరెంటు ఉన్న దొంగలు లెక్కచేయకుండా వరస దొంగతనాలకు పాల్పడుతున్నడంతో రైతుల దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.రైతులు మరలా ట్రాన్స్ఫార్మర్లను పునర్ధరించుకోలేని ఆందోళన పరిస్థితులో ఉన్నామని రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ వరుస దొంగతనాలతో దొంగలను ఏమీ చేయలేని నిస్సాయి స్థితిలో ఉన్నట్లు సమాచారం, మరుట్లలోని తోటలు సాగు చేస్తున్నటువంటి రైతులకు ఆ ప్రాంతం కొండ, గుట్ల ప్రాంతం కావడం వలన రాత్రి వేళల్లో రైతులు తోటల్లోకి పోలేని పరిస్థితుల్లో దొంగలు అదే అదునుగా చేసుకుని వరుస దొంగతనాలతో రైతులను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. రైతులు తోటలకు వేసుకున్నటువంటి ట్రాన్స్ఫార్మర్ లే లక్ష్యంగా వాటిని ధ్వంసం చేసి అందులోని కాపరు వైర్లను దొంగలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం వరుస ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలతో రైతుల పంటలకు విఘాతం కలిగిస్తున్న దొంగలపై చర్యలు తీసుకొని రైతులను కాపాడవలసిందిగా మరుట్ల-1-2-3 కాలనీలా రైతులు మనవి చేసుకుంటున్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నేత రిటైర్డ్ వీఆర్ఓ గౌనితిప్పేస్వామి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కదరంపల్లి బొజ్జప్ప అధ్యక్షతన సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్న నాయకులు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దేశవ్యాప్తంగా పేద ప్రజలకు అండగానిలుస్తుంద అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రరామాంజనేయులు, కృష్ణాపురం ఆంజనేయులు, కూరాకుల హనుమంతరెడ్డి, నిజవల్లి గోపాల్, రామప్ప, చిత్తప్ప, హనుమంతరాయుడు తిప్పేస్వామి, కుమార్, హనుమంతరాయుడు, మల్లికార్జున, రామాంజనేయులు, హనుమంతరాయుడు, చిక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

## అరవకూరులో కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అరవకూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు కురుబ అంజి కూతురు కుమారుడు కేశఖండన కార్యక్రమంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఆదేశాల మేరకు, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డిపల్లి గుండా శివయ్య, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు, మండల టిడిపి నాయకులు పుట్టా నరేష్, అరవకూరు గ్రామ తెదేపా అధ్యక్షులు అంటే శ్రీరాములు, బంది సంగప్ప అంతర గంగా వెంకటేశులు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 12న ఉచిత మెగా వైద్య శిబిరం

### స్వర్గీయ కొత్త శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఉచిత వైద్య సేవలు

### ఉరగాద్రి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చేనేత నాయకులు స్వర్గీయ కొత్త శ్రీనివా సులు తొలి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఉచిత మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తనయుడు ఉరగాద్రి శ్రీ చౌడేశ్వరి ఆలయ చైర్మన్ కొత్త శరత్ తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం వివరాలను కొత్త శరత్ సోమవారం విలేకరులకు వెల్లడించారు. ఈ నెల 12న ( డిసెంబర్ ) స్థానిక ఊరగాద్రి చౌడేశ్వరి కళ్యాణ మండపం వేదికగా సమైరా పాలి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం పేరుతో వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. అనంతపురానికి చెందిన భార్గవి అర్జున్ ప్లాస్టిక్ సర్జరీ, ఇఎన్‌టి కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గుండెనొప్పి, ఛాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, ఛాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడేవారు ఉచితం మెగా వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందాలని ఉరగాద్రి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్ పిలుపునిచ్చారు.

## న్యాయవాదుల రిలే దీక్షకు మద్దతుగా హాజరైన డిసిసి జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన ఎన్డీపీఎస్ చట్టం కింద నేరాలను విచారించుటకు ఐదు ప్రత్యేక న్యాయస్థానంలను ఏర్పాటు చేయుటకు జారీచేసిన జీవో ఎంఎస్ 145 హెూమ్ (లీగల్ -1) డిపార్ట్మెంట్ తేదీ. 28. 11. 2024 ఉత్తర్వులకు వ్యతిరేకంగా వారం రోజుల నుండి కోర్టు బయట అనంతపురం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున డిసిసి జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి గారు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన శిబిరంలో మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధిని మరిచి అనంతపురం నుండి ఫాస్టెస్ట్ కోర్టును తిరుపతికి తరలించడంపై యన్. డి. ఏ. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీలు మరచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు. కాబట్టి ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకు న్యాయవాదులు చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో కూర్చున్న న్యాయవాదులతో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, మసాలా రవి, నాయకులు హాజీ బషీర్ అహ్మద్, ప్రసాద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరసింహమూర్తి, వడ్డే శీన, పొలక్కా తదితరులు పాల్గొన్నారు.

## మెప్మాలో అడుగడుగునా అవినీతి మయం!!

### డ్వాక్రా సంఘాల మాటున పుట్టుకొచ్చిన నకిలీలు

- రూ.కోట్లలో కైంకర్యం చేసిన వైనం
- పోస్టు వాచ్మెన్...చేసేది సీఓ వృత్తి
- గత వైసీపీ హయాంలో ఓ మున్సిపల్ మహిళా ఉద్యోగి అవినీతి బాగోతం
- మామూళ్లు ఇస్తే నకిలీ గ్రూపులకు సైతం భారీ రుణాలు
- నిజమైన గ్రూపులకు రుణాలంటే అష్టకష్టాలే!!
- రికవరీలు కాక ఆందోళన బాటలో బ్యాంకర్లు
- ఇది ధర్మవరం మున్సిపాలిటీలో మెప్మా శాఖ దుస్థితి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీలోని మెప్మా శాఖలో తోడేకొద్ది అవినీతి పుట్టుకొస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ మహిళా మన్సిపల్ ఉద్యోగి వైసీపీ నాయకుల అండదండలతో డ్వాక్రా గ్రూపుల మాటున నకిలీ సంఘాలను సృష్టించి కోట్లాదిరుపాయిలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని కైంకర్యం చేసినట్టు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఆ నకిలీ గ్రూపులు ఏ బ్యాంకులో ఎవరి పేరుతో తీసుకున్నారనే విషయాన్ని కూడా బయటకి పొక్కనీయకుండా అతి జాగ్రత్త తీసుకోవడంతో ఈ అవినీతి బాగోతం ఇప్పటికి ఏ స్థాయిలో ఉందో తెలియని పరిస్థితి. ఇది ధర్మవరం మున్సిపాలిటీలో జరుగుతున్న తంతు. పట్టణంలోని ఆరు బ్యాంకుల్లో డ్వాక్రాసంఘాలకు రుణాలు అందిస్తుండగా అందులో రెండు బ్యాంకులలో మాత్రం బారీ ఎత్తుననకిలీ గ్రూపులు పుట్టుకొచ్చిబారీ ఎత్తున రుణాలు కూడా దోచేసినట్టు ఆధారాలు ఒక్కొక్కటికిగాబయటపడుతున్నాయి. ఈ నకిలీ గ్రూపుల వెనుక గతంలో వాచ్మెన్గా ఉద్యోగిణిగా చేరి సీఓ గా అవతారమెత్తిన ఓ మహిళా ఉద్యోగి కీలక పాత్ర పోషిం చినట్టు విశ్వసనీయ సమాచారం. దీంతో దాదాపు రూ. 3. 5 కోట్లు దాకా నకిలీగ్రూపుల రూపంలో స్వాహ చేసినట్టు బ్యాంకుల రికార్డులను బట్టి తెలుస్తోంది

### వాచ్మెన్ టూ సీఓగా అవతారమెత్తి

మున్సిపాలిటీలో ఓ మహిళా వాచ్మెన్గా ఉద్యోగంలో చేరి అప్పటి అధికారం అండదండలతో ఏకంగా మెప్మా సీ ఓ(కమ్యూనిటీ ఆర్గనైజర్)గా అవతారమెత్తి అప్పటి అధికారపార్టీనాయకుల ఎవరికి చెప్పితే వారికి బినామీ గ్రూపులు ఏర్పాటుచేసి ఆగ్రూపులకు వెంటనే రుణాలు మంజూరు చేయించినట్టు సమాచారం, ఇందుకు ప్రతిఫలంగా గ్రూపుకు రుణం మంజూరు చేయిస్తే రూ. 2 లక్షల నుంచి రూ. 2. 50లక్షల వరకు గ్రూపుల సభ్యుల నుండి వసూళ్లు చేసినట్టు ఆ గ్రూపుసభ్యుల ద్వారా ఆరోపణలు వినిపిసు బిన్నాయి. అంతేకాకుండా అదే గ్రూపులలో తమకు సంబంధించిన మహిళలను వివిదగ్రూపు సభ్యులలో చేర్చివారి పేర్లతో ఆ మహిళా ఉద్యోగిని ఆ డబ్బును కాజేసినట్టుసమాచారం. వైసీపీ హయాంలోనే ఈ మహిళా ఉద్యోగిని చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడటంతో ఆ మహిళా ఉద్యోగిని సీఓగా సం తకాలు చేసిన పత్రాలన్నింటిని బయటకు తీయించి ప్రస్తుతం సీఎంఎంగా ఉన్న బండివెంకటేష్‌తో సంతకాలు చేయించి అతనికి కూడా భారీ ఎత్తున ముడుపులు చెల్లించినట్టు సమాచారం.

### సీఎంఎం మెప్మా అధికారి అవినీతి ఎలా చేశారంటే..

ధర్మవరం మెప్మాలో నకిలీ మహిళా సంఘాలను సృష్టించి బ్యాంకులో పెద్దఎత్తున రుణాలు పొందని ఘటనలో సిటీ మిషన్ విభాగంలోని అధికారి, కొందరు రీసోర్స్ పర్సన్లు కీలక పాత్ర పోషించినటు తెలుస్తోంది. సీఎంఎం అధికారి బండి వెంకటేశ్ తన అవినీతిలో మరొకరికి వాటా దక్కకుండా అంతా తానై పెద్దఎత్తున అవినీతికి పాల్పడటమే కాక అందులో వచ్చిన అమ్యామ్యాలను మరోకరికి వాటాలు కూడా దక్కనీయకుండా అన్ని తానై స్వాహ చేశారన్నడానికి బ్యాంకులో ఆయన వ్యవహరించిన తీరే అందుకు నిదర్శనం గా మారింది.

### మాముళ్ల మత్తులోనే పుట్టుకొచ్చిన నకిలీ గ్రూపులు :

ఎవరైనా గ్రూపుసభ్యులు సంఘం ద్వారా రుణాల కోసం బ్యాంకర్ల వద్దకు వెళ్లితే అదికావాలా ఇది కావాలా అంటూ తిప్పుకోవడం సర్వసాదారణం. మాముళ్లు ఇస్తే మాత్రం టక్కున రుణాలు మం జూరు జరిగిపోతుంది. దాదాపు రూ. కోటికి పైగా నకిలీ సంఘాల రూపంలో రుణాలు తీసుకుని ఎగ్గొట్టినట్టు తెలుస్తో ంది. ఎగ్గొట్టిన రుణాలు ఎలా రికవరి చేయాలో తెలియక తలలు గొక్కునే పరిస్థితి బ్యాంకర్లలో ఏర్పడింది.

### విభేదాలే అవినీతిని పట్టించిందా..?

అధికారులలో నెలకొన్న విభేదాలే మెప్మాలో జరుగుతున్న అవినీతిని బట్టబయలు చేసింది. పది రోజుల క్రితం మంజూరైన రూ. కోటికి పైగా రుణాన్ని ఓవర్సీస్ అనే బ్యాంకులో పంపకాలు జరిపినట్టు తెలుస్తోంది. ఈ విబేధాలతో అనుమానం వచ్చిన బ్యాంకు అదికారుల సైతం పూరీ బిస్థాయిలో విచారించడంతో రుణాలు పొందిన సంఘాలు నకిలీవిగా తేలడంతో ఆ మొత్తాన్ని రికవరి చేయడం కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి ఆ బ్యాంకు అధికారుల్లో ఏర్పడింది. ఆ నకిలి సంఘాల గ్రూపులో తీసుకున్న సభ్యులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారు బ్యాంకర్లు. అదేవిధంగా స్థానిక ఏడీసీసీ బ్యాంకులో కూడా దాదాపు రూ. 2కోట్లకు పైగా మొండి బకాయిలు పేరుకుపోవడంతో వసూలు చేసుకోలేని పరిస్థితి ఆ బ్యాంకు అధికారుల్లో ఏర్పడింది. ఆ నకిలి సంఘాల గ్రూపులో తీసుకున్న సభ్యులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారు బ్యాంకర్లు, అదేవిధంగా స్థానిక ఏడీసీసీ బ్యాంకులో కూడా దాదాపు రూ. 2కోట్లకు పైగా మొండి బకాయిలు నిలిచిపోవడంతో ఆ బకాయిలు కూడా నకిలీవై ఉండవచ్చున్న కోణం లో విచారిస్తున్నట్లు సమాచారం.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం

### డిప్యూటీ తహశీల్దారు సూర్యప్రతాప్ యాదవ్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్మండల వ్యాప్తంగా మంగళవారం 10వ తేదీ నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఉదిరిపికొండ గ్రామంలో మంగళవారం 10-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీఆర్వో లక్ష్మణ ఆధ్వర్యంలో పీర్ల చావడి నందు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. అలాగే కొర్రకోడు గ్రామంలో 11-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహిస్తారు. అదేవిధంగా ఇప్పేరు గ్రామంలో 17-12-2024 న ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వీఆర్వో ఇమ్రాన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నందు నిర్వహిస్తారు. కలగళ్ల గ్రామాలలో వీఆర్వో శంకర్ నారాయణ ఆధ్వర్యంలో 18-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు ఆర్డిటి స్కూల్ నందు రెవెన్యూ సదస్సు జరుగుతుంది, అలాగే మరుట్ల గ్రామంలో 19-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సచివాలయం నందు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. అదేవిధంగా గోటుకూరు గ్రామంలో 20-12-2024 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీఆర్వో కుళాయి స్వామి పరిధిలో రెవెన్యూ సదస్సును గ్రామ సచివాలయం నందు నిర్వహిస్తారు. బ్రాహ్మణపల్లి లో 21-12-2024 న ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రచ్చకట్ట దగ్గర రెవెన్యూ సదస్సు ను నిర్వహిస్తారు. కమ్మూరు గ్రామంలో 24-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకు వీఆర్వో రామకృష్ణ పరిధిలో సచివాలయం నందు నిర్వహిస్తారు. అదేవిధంగా జయపురం గ్రామం నందు వీఆర్వో గోపాల్ పరిధిలో 26-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ డి టి స్కూల్ నందు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు. అలాగే ఏం ఏం హల్లి గ్రామం నందు వీఆర్వో లింగారెడ్డి ఆధ్వర్యంలో 27-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పీర్ల చావడి నందు రెవెన్యూ సదస్సు జరుగుతుంది. కూడేరు గ్రామం నందు 28-12-2024 న 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీఆర్వో వెంకట రమేష్, మరియు ఎర్రమ్మ గ్రామ రెవెన్యూ పరిధిలో గ్రామ సచివాలయం పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు. తిమ్మాపురం గ్రామం నందు 31-12-2024 న ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పి. నారాయణపురం సచివాలయం ముందు నిర్వహిస్తారు. చోళసముద్రం నందు 2-1-2025 న ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకు పంచాయతీ కార్యాలయం నందు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ తెలియజేశారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర పిసి సి అధ్యక్షురాలు, షర్మిల రెడ్డి పిలుపు మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు,, మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ఏఐసీసీ అధ్యక్ష రాలు సోనియా గాంధీ 78 వ జన్మదిన సందర్భంగా అనంతపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తో కలసి కేక్ కట్ చేసి జిల్లా ప్రజలు కు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ సోనియా గాంధీ కి ఆరోగ్య ఆయుషు ప్రసాధించాలని లని. మరి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపు కోవాలని ఆ భగవంతుణ్ణి ఆశీషులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలు కు నాయకులు కు కార్యకర్తలు కు అభిమానులు కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు , మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ సాకే శంకర్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, హరి రాయల్,జిల్లా నాయకులు కొండారెడ్డి, పట్టణం మైనార్టీ నాయకులు శర్మాస్ వలి. ఓబులేషు ప్రసాద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్, మూర్తి శివారెడ్డి, నరసింహరెడ్డి, షఫీ, లోకనాధం, పోలక్క,నాగేంద్ర, భాష,తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బార్ కౌన్సిల్ 2025 సంవత్సర డైరీని ఆవిష్కరించిన జిల్లా జడ్జి..



**అనంతపురం, మేజర్ న్యూస్ :** బార్ కౌన్సిల్ నూతన సంవత్సరం 2025 డైరీని జిల్లా జడ్జి జి. శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ మేరకు సోమ వారం జాతీయ బార్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు ఎ. రామిరెడ్డి, అనంత పురం బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా జడ్జి ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై తొలి డైరీని బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కె. రాజేంద్ర ప్రసాద్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డైరీలో నూతన చట్టాలుగా ఉన్న క్రిమినల్ మేజర్ యాక్ట్ లోని బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బిఎస్ఎ కొత్త చట్టాలకు సంబంధించి క్లుప్తంగా పొందుపరిచారని ప్రతి ఒక్కరికి మంచి సమాచారాన్ని అందించేలా డైరీని ముద్రించడం జరిగిందని పేర్కొన్నారు. అడ్వకేట్ యాక్ట్, క్రిమినల్, సివిల్ కేసుల గురించి ఈ డైరీలో పొందుపరచడం వల్ల ప్రతిఒక్కరికీ ఈ డైరీ ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి. నరసింహులు, కె. విశ్వనాథ్ రెడ్డి, శేషారెడ్డి, రాము, పెద్దన్న, విజియ, వహీద, శ్రీవాణి, ఉమ, హేమంతి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం రోజు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి నాయకుడు చేపల హరి స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అయ్యప్ప, శివ, భవాని మాలాదారులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామిని శరణు కోరుతూ నిర్వహించిన భజన కార్యక్రమాలతో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. శరణం అయ్యప్ప అన్న శరణు ఘోషతో మారుమ్రోగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మాలదారులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని ధనాపురం బీరేపల్లి ముదిరెడ్డిపల్లి నరసాపురం కొత్తపల్లి అంగన్వాడి కేంద్రం సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు ఐసిడిఎస్ ఏ సిడిపిఓ గీతాబాయి తెలిపారు. మండల కేంద్రంలోని అంగడి సెంటర్లను సోమవారం రికార్డులను పరిశీలించి నాణ్యమైన ఆహారం ఎలా పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పప్పులు నూనెలు గుడ్లు బాలామృతం తదితరవి ప్రభుత్వం అందిస్తున్నారని తెలిపారు. దీనిని ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ సద్వినియోగం చేసుకొని అంగన్వాడి సెంటర్ కి వచ్చి ప్రతి పిల్లవాడికి గర్భిణీలకు బాలింతలకు కరెక్ట్ గా అందించాలని తెలిపారు. సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ పిల్లలకు సమయానుకూలంగా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లోని స్టాకును వెరిఫికేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటిస్తూ పిల్లలను శ్రద్ధతో చూడాలని ఆమె అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతుల స్వీకరణ



**అనంతపురము రూరల్, మేజర్ న్యూస్** : అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ మోహన్‌కుమర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. భూ సమస్యల సమస్యలపై ఆరు ఆర్జీలు వచ్చాయని, ఈ ఆర్జీలకు సంబంధించిన భూములు కోర్టులో పెండింగ్ ఉన్నాయని తహశీల్దార్ మోహన్‌కుమర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సర్వేయర్ బండి రఘునాథ్, ఎంపీడీవో ఆఫీసు ఏవో శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏవో జె.శశికళ, ఉపాధి హామీ ఏపివో చంద్రకళ, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ షమీర్‌తో పాటు వెటర్నరీ, ఐసీడిఎస్ నుంచి ఉద్యోగులు హాజరయ్యారు. విద్యాశాఖ, విద్యుత్, సీఎస్‌డిటి, వెలుగు, హౌసింగ్, హర్టికల్చర్ శాఖల అధికారులు హాజరు కాలేదు.

**అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో** : అనంతపురము అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను తహశీల్దార్ హరికుమర్ ఆధ్వర్యంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. భూ రికార్డులకు సంబంధించి ఆర్టీఐ కింద రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివారెడ్డి, ఐసీడిఎస్ అధికారులు హాజరయ్యారు. విద్యుత్,విద్య, సీఎస్‌డిటి, వెలుగు, శాఖలఅధికారులు గైర్హాజరయ్యారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు



నార్పల, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా తిరుమల,తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకొని భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 18 అధ్యాయంలో 701 శ్లోకాలు కంఠస్థము చేసిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి బి. నారాయణప్ప, ద్వితీయ బహుమతి బి. బయన్న, తృతీయ బహుమతి ఎన్.నల్లపరెడ్డి లు ఎంపికవడం జరిగింది. వీరికి డిఆర్వో కేశవ నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. బయన్న, నారాయణప్ప వీరు ఇద్దరు సోదరులు కావడం విశేషం. చాలాకాలంగా వీరు భాగవత సప్తాహం పఠనం, శ్రవణం సేవ కార్యక్రమాలు చేపట్టి సనాతన ధర్మం కోసం సేవచేయడంతో వారిని నార్పలు ప్రజలు అభినందిస్తున్నారు. ఈ పోటీల నాలుగు సంవత్సరాల జగదీశ్వరరెడ్డి అనే చిన్నారి గీత శ్లోకాలను వల్లే వేయడం విశేషం. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు న్యాయ నిర్ణేతలు పండిట్ వేణుగోపాల్ , ప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి లగోరి పోటీల్లో ప్రథమ స్థానంలో సత్యసాయి జిల్లా క్రీడాకారులు



హిందూపురం మేజర్ న్యూస్: కర్నూలు జిల్లా డోన్ లో జరిగి న 2వ రాష్ట్రస్థాయి లగోరి పోటీలలో సత్యసాయి క్రీడాకా రులు పాల్గొని ప్రథమ స్థానం సాధించి ప్రతిభ కనబరిచారు.విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, లగోరి స్టేట్ ప్రెసిడెంట్ మనోజ్ సాయి, సెక్రటరీ వెంకట బాదులు, అనురాధ , తాసిన్ ల చేతులమీదుగా ప్రశంసా పత్రాలు మెడల్స్ అందించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న పాఠశాలల యాజమాన్యాల కు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా నుండి రాజేశ్వరి, జాహ్నవి, నవ్య శ్రీ, మోక్షిత, లిఖిత, అయేషా, ప్రియాంక, నికిత, దీక్ష, హారిక, సాహిత్య, చంద్రకళ, తన్విత రెడ్డి, లు పాల్గొన్నారు. క్రీడాకారులను శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బంగారు చంద్ర, కోచ్ లు శైలజ, సాయి స్వరూప్, ఇర్ఫాన్, శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ నుండి అశ్వత్థ నారాయణ, ఆంజనేయులు, చంద్రశేఖర్ యాదవ్, సుబ్బారెడ్డి, జనార్దన్ రెడ్డిలు అభినందించారు. క్రీడాకారుల తల్లిదండ్రులు దాతల సహాయ సహకారాలతో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు దాతలు సహకరిస్తే త్వరలో ఉత్తరాఖండ్లో జరగబోవు జాతీయస్థాయి పోటీలకు సిద్ధమవుతామంటున్నారు.

## తహశీల్దార్‌కు వినతి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం ఇంచార్జ్ తహశీల్దార్ దేవేంద్ర నాయక్ కు దండోరా నాయకులు రెడ్డప్ప వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం చూపించాలని వినతి పత్రం అందజేశామన్నారు. మండలం ఎస్సీ కాలనీకి సంబంధిం చిన సుమారు 125 మందికి ఆర్డిటి వారు ఇల్లు కట్టించడానికి సిద్ధంగా ఉన్నారని, వారికి కూడా స్థలం చూపించాలని వినతిపత్రంలో కోరారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజక వర్గ ఇంచార్జ్ కె ఎస్ షానవాజ్ఆధ్వర్యంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ జన్మదినం ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న అనాథ ఆ శ్రమంలోని పిల్లలతో కలిసి ఘనంగా జన్మ దిన వేడుకలు జరుపు కొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు, పండ్లు పిల్లలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు షేక్ అల్లా ప్రకాష్, జిల్లా మైనార్టీ కార్యదర్శి జైనుల్లా, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు జాబి వుల్లా, షబ్బీర్, నాగ రాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గం వైపు నడిచేందుకే అయ్యప్ప దీక్ష

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కఠిన నియమ నిష్టల తో సన్మార్గం వైపు నడిపించేందుకు అయ్యప్ప స్వామి మండల దీక్ష లు చేపట్టడం జరుగు తుందని గురుస్వామి రఘునాథ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం నందు భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురు స్వామి ఆధ్వర్యంలో మండల పూజ ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యుత్ కాంతుల మధ్య తో సర్వాంగ సుందరంగా అలంక రించిన పటం పూజలో అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. ప్రత్యేక అర్చనలు పంచామృతాలతో అభిషేకం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది మాలాదారులకు బిక్ష ఏర్పాటు చేశారు అయ్యప్ప స్వామి గుడి వద్ద నుండి పురవీధుల గుండా ఊరేగింపు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.



# 6నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ కనిపిస్తోంది..

**-గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...**
**-సీసీ రోడ్ల పరిశీలనలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-పనులు నాణ్యతగా ఉండాలని ఆదేశం..**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ అభివృద్ధి కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో 36.50లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సి.సి.రోడ్లను సోమవారం ఆమె పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, గ్రామస్థులతో కలిసి రోడ్లను పరిశీలించారు. గ్రామంలో రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే గ్రామాలకు నిధులొచ్చాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 30కోట్ల రూపాయలతో ఆర్ %ఉ% బి మరియు పంచాయతీ రాజ్ శాఖల ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామని..రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులపై గ్రామాల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేదని.. మీకు ఎక్కడైనా నాణ్యత లేదనిపిస్తే.. అక్కడే ప్రశ్నించవచ్చని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు,రఘురాములు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యం

**- శ్రీ సత్యసాయి జిల్లా డిఐఈఓ రఘునాథరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం మంది పెంచడమే సంకల్ప–2025 లక్ష్యము అని శ్రీ సత్యసాయి జిల్లా డిఐఈఓ రఘునాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉత్తీర్ణత శాతమును పెంచడం కోసం ఈ వినూత్నమైన కార్యక్రమమును ఇంటర్మీడియట్ ఆదేశాల మేరకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ఏడెడ్ జూనియర్ కళాశాలలో చదువుతున్న వారిని, చదువులో వెనుకబడిన వారిని మూడు విభాగాలుగా విభజించి వారి కోసం అధ్యాపకులను కేకలుగా నియమించడం జరిగిందన్నారు. ఈ నెల రెండవ తేదీ నుంచి ఫిబ్రవరి నెల చివరి వరకు మొత్తం 22 కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ 3,872మందికి, రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ 3,063 విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను ఏబిసి గ్రూపులుగా విడదీసి ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. వీరందరికీ ప్రత్యేకంగా టైం టేబుల్ ఏర్పాటు చేసి, ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు మంచి అవగాహన విద్య యందు ప్రాధాన్యతను కొనసాగిస్తూ, ఉత్తీర్ణత శాతమును పెంచడానికి తగిన సూచనలు కళాశాల ప్రిన్సిపాల్ కూడా తెలపడం జరిగిందని తెలిపారు. ఈ సంకల్ప–2025 అనే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రిన్సిపాల్ లు, కళాశాల అధ్యాపకులు చిత్తశుద్ధితో తమ విధులను నిర్వర్తించాలని వారు తెలిపారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులు

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఈ నెల 11, 12వ తో పాటు ఈ నెల 16, 17 (4 రోజుల పాటు) స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, మండల స్థాయి అధికారులకు బ్యాచులుగా రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మొదటి బ్యాచ్ గా 11 వ తేదీ, 12వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఉంటుందని, ఈ శిక్షణ తరగతులకు మండల సాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్ 1 నుండి 5వరకు డిజిటల్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొనాలని తెలిపారు. తదుపరి రెండవ బ్యాచ్ ఈ నెల 16వ తేదీ 17వ తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఉంటుందని, ఈ శిక్షణా తరగతులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అగ్రికల్చర్/హార్టికల్చర్/సెరికల్చర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, సర్వే అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొనాలని తెలిపారు. శిక్షణా తరగతులకు హాజరపు సభ్యులందరూ ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ లింకు ఉన్న మొబైల్ వెంట తీసుకొని రావాలని తెలిపారు. శిక్షణకు హాజరగు సభ్యులందరికీ భోజన వసతి కల్పించబడును అని తెలిపారు. కావున ఈ శిక్షణా తరగతులకు అందరూ తప్పక హాజరుకావాలని తెలిపారు.

# వివేకానంద డిగ్రీ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన స్టూడెంట్ కౌన్సిలర్ ఎలీషా మాట్లాడుతూ నేటి తరం తన విద్యార్థి దశలో అవసరమైన విషయాలకు మించి అనవసరమైన విషయాలను ఎక్కువగా ఆలోచిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తును పట్టించుకోకుండా పతనం వైపు నడిపించేలా చేసుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కాలక్షేపాన్ని ఎక్కువగా కోరుకుంటూ ముందున్న కురుక్షేత్రాన్ని మరిచిపోతున్నారని, వారు ఎటువంటి మాయలో పడకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేరీ



ఇందుమతి బృందం, కళాశాల ఏవో రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన ధర్మవరం మైనార్టీలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** విజయవాడలో మైనార్టీ రాష్ట్ర ఫైనాన్స్, కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్అహమ్మద్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ధర్మవరం మైనార్టీలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ధర్మవరంకు చెందిన జిల్లా మైనార్టీ ప్రధానకార్యదర్శి నాగూర్ హుస్సేన్, నియోజకవర్గ అధ్యక్షుడు అత్తర్ రహీంబాషా, ఆఫీసప్, ఉమర్ఫరూక్, మహబూబ్ బాషా, ఇమామ లు, దినేష్కుమార్లు విజయవాడలో ముస్తాక్ అహమ్మద్ ప్రమాణ స్వీకారానికి హాజరై పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వారు నూతన్ చైర్మన్ ను కోరారు.

# ఏపీఎస్.సి.ఎస్.టి. హక్కుల పరిరక్షణ మండలి అధ్యక్షుడి నియామకం



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లాకు కొత్త అధ్యక్షుడు నియామకం. సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఎస్.సి., ఎస్.టి. హక్కుల పరిరక్షణ మండలికి ఉమ్మల చంద్రశేఖర్ కొత్త అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈనెల 8న మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. చంద్రశేఖర్ తదుపరి మూడు సంవత్సరాల పాటు (2026 వరకు) ఈ బాధ్యతను నిర్వహించనున్నారు. ఎస్.సి, ఎస్.టి.లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందించడంలో కీలక పాత్ర పోషించాలని ఆయనపై భారీ అంచనాలున్నాయి.

# బిజేపిలో పలువురు చేరిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా కార్యాలయం. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం ఖాజాపురం గ్రామస్తులైన గొల్ల కిష్టప్ప వారి సతీమణి జి కృష్ణమ్మ, జి గంగా రత్నమ్మ, జి కిరణ్, కృష్ణప్ప, గోరంట్ల పట్టణానికి చెందిన వి నారాయణస్వామి, షేక్ ఖయ్యూం, షేక్ మహ్మద్ తదితరులు బిజెపిలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, భజంత్రీ శంకర్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, ఒడిసి మండలం హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు చర్యలు గైకొనండి

**- వైయస్సార్ ఎస్సి, ఎస్టి సెల్ నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు చర్యలు గైకొనాలని వైఎస్ఆర్సిపి ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు చౌడప్ప, దేవరకొండ రమేష్ కునుతురు గోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డిఏఓ కతిజున్ కుబ్రకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదటి న్యాయశాఖ మాత్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద అంబేద్కర్ భవనం ఏర్పాటు ప్రభుత్వమే చేయాలని, వీలైతే ప్రభుత్వ స్థలమును కేటాయించి భవన నిర్మాణమును ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. దీనివలన ఎస్సీ ఎస్టీలకు వివాహాది శుభకార్యాల కోసం తదితర కార్యక్రమాల కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తి అయిన తర్వాత భవనానికి అంబేద్కర్ భవన్ అని నామకరణం చేస్తామని, అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు. లేనియెడల వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలందరూ ఏకమై ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జల బోమ్మన్న, సాకే వెంకటేష్, రామాంజనేయులు, మల్లెల పెద్దన్న, పోతల కుల్లాయప్ప, ఆంజనేయులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాలో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు

## – పసుపు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా తెదేపాలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. పలువురు నాయకులు వైసీపీ, కాంగ్రెస్ పార్టీ లను వీడి తెదేపా పార్టీ లోకి చేరుతున్నారు. తాజాగా పట్టణంలోని 7వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ నారాయణప్ప మరియు దాధాపు 30కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి తెదేపా లో చేరారు. స్థానిక పట్టణం లోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఆధ్వర్యంలో వారు పార్టీలోకి చేరారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల వారికి పసుపు కాండువాకప్పి పార్టీలోకి సాధరంగా వారు ఆహ్వానించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో నాయకులు సమన్వయంతో పనిచేయాలని అందరికీ సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి . సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ ' మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు, కార్యర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# మానసిక ఉల్లాసం, మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మానసిక ఉల్లాసం మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పె డపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం జిల్లాలోని పెడబల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమామని ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, పర్యావరనంపై అవగాహన అన్న అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ భాస్కర నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, సమాజంలో జ్ఞానవంతంగా ఉత్తమంగా ఆలోచన చేసే స్థాయి రావాలంటే సిటప్స్ త్రిబందనం ధ్యానం తదితర టెక్నిక్స్ తో పాటు ఫారెస్ట్ అన్న పేరులో గల ఆరు అక్షరాలు. ఫుడ్ ఆక్సిజన్ వాటర్ ఎకో సిస్టం సాయిల్ కన్జర్వేషన్ టెంపరేచర్ బ్యాలెన్స్ చేసి భూమిని కాపాడే శక్తి గల ప్రకృతిని విద్యార్థులందరూ కాపాడుకొని పెంచి పోషించాలని జన్మదిన సందర్భంగా ప్రతి అకేషన్ కు మొక్కలు నాటాలని మొక్కల యొక్క విశిష్టతను తెలియజేశారు. కరువు జిల్లాలో చెట్లు అడవలు రక్షించుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పి ఈ టి సూర్యనారాయణ, రామమూర్తి, సురేష్ పాల్గొన్నారు.

# శాశ్వత విక్రయ ఖరారు రాయించారు.. రిజిస్టర్‌కు రామంటున్నారు...

## – న్యాయం చేయాలని అధికారులకు వినతి

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని బత్తలపల్లి మండలం డి. చెర్లోపల్లి గ్రామ పొలంలో సర్వే నంబర్ 224-1లో 4 ఎకరాల భూమికి శాశ్వత ఖరారు నామ చేయించి రిజిస్టర్ కు రాకుండా ఇబ్బందులు పెడుతున్నారని బాధితులు జిల్లా అధికారులను ఆశ్రయించారు. ధర్మవరం మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామానికి చెందిన గాది కుంట సరస్వతి అనే మహిళకు బత్తలపల్లి మండలంలోని నల్ల బోయినపల్లి గ్రామానికి చెందిన బి.శైలజ అనే మహిళ గత ఏడాది ఏప్రిల్ 26వ తేదీ నాలుగు ఎకరాల భూమిని విక్రయిస్తూ శాశ్వత విక్రయ ఖరారు నామా చేయించారు. నాలుగు ఎకరాల భూమిని 18.40 లక్షలకు అమ్ముతున్నట్టు పేర్కొని వారి నుంచి సదరు మొత్తాన్ని తీసుకొని గాదికుంట సరస్వతి పేరుపై శాశ్వత విక్రయ ఖరారు నామ చేయించి, దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న రిజిస్టర్ చేయించడానికి రావడంలేదని సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో బాధితులు ఫిర్యాదు చేశారు. డబ్బులు తీసుకున్న మహిళను కలసి భూమిని రిజిస్టర్ చేయించాలని పలుమార్లు కోరినప్పటికీ వారు స్పందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తీసుకున్న శైలజ నుంచి తమకు భూమిని రిజిస్టర్ చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం శుభ సందర్భంగా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనయతుల్లా, పురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యంఇ కిపాయతుల్లా ఆధ్వర్యంలో సేవామం దిర్ లోని అంద విద్యార్థులకు సోమవారం (ఫ్రూట్స్) పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇనయతుల్లా మాట్లాడుతూ తమ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు అంద విద్యార్థుల నడుమ జరుపుకొని పండ్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు వికలాంగత్వం ఉందని మధన పడకుండా ఏకగ్రతతో చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కిఫాయతుల్లా, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోండి

## – మండల కన్వీనర్ మల్లి రెడ్డి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఇటీవల గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం అనుమతి కల్పించిందని సోమవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మల్లిరెడ్డి తెలియజేశారు. మండ లం పరిధిలో ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించు కోవాలనుకునేవారు. దరఖాస్తు ను మండల కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయం నందు గాని సచివాలయం పరిధిలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తుదా రులు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ,బ్యాంక్ అకౌంట్ దరఖాస్తుదారుని ఫోటో తో పాటు ఎస్సీ ఎస్టీ వారు కుల ధ్రువీకరణ పత్రం దరఖాస్తుతో పాటు సమర్పించాలని తెలియజేశారు . ఈ సదా అవకాశాన్ని మండలం పరిధిలో ఉన్న లబ్ధిదారులు వినియోగించుకోవాలని టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి తెలియజేశారు.

# ఏపీ యుఎస్ నల్లమాడ ప్రధాన కార్యదర్శిగా నీరుగుట్టు శ్రీకాంత్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలో నల్లమాడ ఏపీ యుఎస్ మండల శాఖ ఏర్పాటు చేశారు ఏపీ యూఎస్ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా నీరుగుట్టు శ్రీకాంత్, కోశాధికారిగా వెంకటనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశా రు. అనంతరం కార్యవర్గ సభ్యులుగా రమావత్ రోజా భాయి, కళావతి మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీ యుఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఓడిసి మండల ఏపీ యుఎస్ అధ్యక్షులు రామ్ నాయక్ పాల్గొనడం జరిగింది

# గర్భవతులకు వైద్య పరీక్షలు



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, ప్రతీ నెలా 9వ తేదీన జరిగే ప్రధానమంత్రి సురక్షా మాతృత్వ అభియాన్ లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హై రిస్క్ గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు చేయడం జరిగింది. డాక్టర్ ఎస్ డి అఫ్తాఫ్, డాక్టర్ సి.అశ్రిత 57 మంది గర్భవతులను పరీక్షించడం జరిగింది. అందులో 11 మంది రక్త హీనత ఉన్న గర్భ వతులను గుర్తించి, ఐరన్ సుక్రోజ్ ఇంజ క్షన్స్ ఇవ్వడం జరిగింది. 09 మందిని ఉచిత అల్ట్రా సౌండ్ స్కానింగ్ కొరకు కదిరికి పంపడం జరిగిందన్నారు. పరీక్షలకు వచ్చిన గర్భవతులకు, ప్రసవ సమయం వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు డాక్టర్లు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



కదిరి, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండలంలో ని చిన్న మిట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ లక్ష రూపాయల విరాళాన్ని సోమవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు డాక్టర్ బతుల హరిప్రసాద్ కుమ్మరవాండ్లపల్లి లోని ఆయన స్వగృహంలో కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి మరింతగా సహాయం అందిస్తామని డాక్టర్ల హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన డాక్టర్ బత్తుల హరిప్రసాద్ తో పాటు కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాటు కృపా కటాక్షాలు ఉండేలా స్వామి వారిని ప్రార్థిస్తున్నట్లు సభ్యులు తెలియజేశారు.

# శింగనమల సీఐ పనితీరును అభినందించిన ప్రజా సంఘాలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** భారతీయ భీమ్ సేన సంఘం , పలు ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో శింగనమల సీఐ కౌలుట్లయ్యని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించినట్లు తరిమెల జై భీమ్ రామాంజనేయులు తెలియజేశారు.సీఐ కౌలుట్లయ్యను శాలువాతో సత్కరించి పూలహారంతో సన్మానించినట్లు తెలిపారు.ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని అందించామనీ తెలియజేశారు.ఈసందర్భంగా జై భీమ్ రామాంజనే యులు మాట్లాడుతూ శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య వచ్చినప్పటి నుంచి శింగనమల, నార్పల,గార్లదిన్నె మండలాలో శాంతిభద్రతలు ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలియజేశారు. ఎటువంటి సమస్యలు లేకుండా ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. ప్రమాదాలు నివారించడానికి ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు డ్రైవర్లకు మెళు కవలు తెలియజేస్తూ సమావేశాలు నిర్వహించడం చాలా ఉపయోగ కరమని తెలియజేశారు. అసాంఘిక కార్యకలాలపాలపై ఉక్కు పాదం మోపి ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పాత్ర తెలియ జేస్తూ ముందుకు వెలుతున్నారని ఆయన సీఐని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పామిడి సాకే ఓబులేష్ ,డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు హెచ్ కే నాగరాజు, బిబియస్ నియోజవర్గ నాయకులు కనంపల్లి రమేష్ , కల్లూరు సురేష్ బాబు, పామిడి గోపాల్ పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గ రైతులకు పంట కోత యంత్రాలు

**–ఐదేళ్ల తర్వాత మళ్లీ రైతులకు సబ్సిడీతో యంత్రాలు అందిస్తున్న ప్రభుత్వం**
**– ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా యంత్రాల పంపిణీ**
**– ఎమ్మెల్యే సునీతకు, ప్రభుత్వానికి రైతుల కృతజ్ఞతలు**
**– ఇది రైతు పక్షపాత ప్రభుత్వమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గ రైతులకు భారీ సబ్సిడీతో ప్రభుత్వం మంజూరు చేసిన పంట కోత యంత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీత సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో రైతులకు యంత్రాల చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క యంత్రం విలువ రూ. 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం రూ. 2లక్షల సబ్సిడీ ఇచ్చింది. మిగిలిన రూ. 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మొత్తం ఆరు మంది రైతులకు ఈ యంత్రాలను ఎమ్మెల్యే సునీత అందజేశారు. 12లక్షల రూపాయల వరకు ప్రభుత్వ సబ్సిడీని రైతులు పొందారు. యంత్రాలు పొందిన రైతులు ఎమ్మెల్యే సునీతకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇలాంటి యంత్ర పరికరాలు అందించిన దాఖలాలు లేవన్నారు. అక్కడక్కడ వైసీపీ నాయకులు తీసుకుని.. మొత్తం రైతులందరికీ న్యాయం చేసినట్టు గొప్పలు చెప్పుకున్నారన్నారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఎంతో మంది రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు, గొర్రెల యూనిట్లు ఇలా చాలా మంజూరు చేశామన్నారు. ఇప్పుడు పాడి రైతులకు గోకులం షెడ్లు కూడా నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం కూలీల కొరత ఉన్న నేపథ్యంలో ఈ యంత్రాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. ఇది రైతు ప్రభుత్వమని.. రైతులకు ఎలాంటి మేలు చేయాలన్న దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టతతో ఉన్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవి ఏవో శశికళ, ఆత్మకూరు మండల ఇన్చార్జి ఏవో సాయి లక్ష్మి, ఏఈఓలు మురళీకృష్ణ, సుజిత, టిడిపి నాయకులు బాలాజీ,గ్రంధి శ్రీనివాసులు, శశాంక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

## సెంట్రల్ యూనివర్సిటీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలపరిదిలోని జంతులూరు గ్రామం వద్ద సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరగా యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో భాగంగా విశ్వవిద్యాలయంలో అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల స్నేహభావంతో కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తమా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. యూనివర్సిటీలోని పనులు త్వరితగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం లో పనులలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి కేశవనాయుడు, ఎంపీపీ సునీత, తహసీల్దార్ పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామి గ్రామోత్స వాన్ని అయ్యప్ప స్వామి భక్తులు వైభ వంగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్ పైన తలుపుల పుర వీధుల్లో ఊరేగించారు. అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున భక్తి పాటలు ఆలపి స్తూ ర్యాలీని కొనసాగించారు.



## అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు కోసం ఆర్థిక సాయం

**– లక్ష రూపాయలు అందించిన మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి**
**– 50వేల రూపాయలు అందించిన 9వ డివిజన్ సాకే రామాంజినేయులు**
**– సభ్యత్వాల నమోదును పెంచాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కోసం పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. పేద కార్యకర్తల మీద భారం పడకూడదన్న కారణంతో పలువురు నాయకులు విరాళాలు అందిస్తున్నారు. తాజాగా మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి లక్ష రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటికి అందజేశారు. అలాగే తొమ్మిదవ డివిజన్ కు చెందిన సాకే రామాంజనేయులు 50వేల రూపాయలు విరాళం ఇచ్చారు.

అనంతపురం అర్బన్ కార్యాలయంలో నాయకులు ఈ విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారిని అభినందించారు. పార్టీ సభ్యత్వాల నమోదులో నాయకులు మరింత చురుగ్గా పనిచేయాలన్నారు. కాలనీలో ఎవరైనా పేదవారు ఉంటే వారికి సభ్యత్వాలు నమోదు చేయించే బాధ్యత కూడా తీసుకుంటే బాగుంటుందన్నారు. కొన్ని డివిజన్ల లో ఇంకా సభ్యత్వాలు నమోదు తక్కువగా ఉందని.. వారంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకంతో మనపై బాధ్యత ఉంచిందన్నారు. కాబట్టి ఎవరూ దీనిని నిర్లక్ష్యం చేయవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత నాయకులు నెట్టెం బాలకృష్ణ, టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, కృష్ణమోహన్ నాయుడు, రాజప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, కంఠా దేవి, సుధాకర్, విజయ్ కుమార్, సాకె మహేష్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## విద్యార్థులు అత్యున్నత స్థానాలకు ఎదగాలి : ఎస్పీ

**– విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత**



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీస్ కుటుంబాల పిల్లలు బాగా చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఎస్పీ వి. రత్న ఆకాంక్షించారు. సోమవారం ఇలా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసుల కుటుంబాలకు చెందిన 50మంది పిల్లలకు విద్యలో ప్రతిభ కనబరచి టెన్త్, ఇంటర్, డిగ్రీ లో 90శాతం పైబడి మార్కులు సాధించిన వారికి మెరిట్ స్కాలర్ షిప్ లను, ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్.పి అందచేసి అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితికి వెళ్లేందుకు బాగా చదువుకొని మీరు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు అహర్నిశలు శ్రమించి, త్యాగాలు చేసి చదివిస్తున్నారని వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాలను సాధించే దిశగా శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా 50మంది విద్యార్థులకు రూ.3,40,500ల చెక్కులు ప్రశంస పత్రాలు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, రాష్ట్ర పోలీస్ అధికారుల కమిటీ మెంబర్ సూర్య కుమార్, లు మహేష్, వలి, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రదీప్, సింగ్, ఏ ఆర్ ఏఎస్ఐ షౌకత్ అలీ, శ్రీరాములు, పోలీస్ కుటుంబాల చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇద్దరు మహిళలకు గుండె ఆపరేషన్

**- పునర్జన్మను ప్రసాదించిన నిడి మామిడి విష్ణు నారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలోని బడన్నపల్లి గ్రామంలో గత నెల నవంబర్ 21వ తేదీన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ నిడిమామిడి విష్ణు నారాయణ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని అనంతపురం సవేరా హాస్పిటల్ సిబ్బంది ఏర్పాటు చేశారు. ఉచిత గుండె వైద్య శిబిరం ద్వారా గుండె సమస్యతో బాధపడుతున్న ఇద్దరు మహిళలు అనంతమ్మ మరియు రమణమ్మ అనే మహిళలకు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని సవేరా హాస్పిటల్ సిబ్బంది తెలియజేయగా మహిళలు ఇద్దరికీ నిడిమామిడి విష్ణు నారాయణ ఉచితంగా ఆపరేషన్ చేయించి తద్వారా ఆ మహిళలిద్దరికీ పునర్జన్మను ప్రసాదించి ప్రాణ దాతగా నిలిచారు అనంతరం నిడిమామిడి విష్ణు నారాయణ మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా ముదిగుబ్బ మండలంలోని మారుమూల పల్లెలు అయినటువంటి గ్రామాలను గుర్తించి అక్కడ కూడా ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగానే మొన్న నెల నవంబర్ లోబడన్నపల్లి లో కూడా ఉచిత గుండె వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు ముఖ్యంగా మారుమూల పల్లెలలో ఎంతోమంది గుండె సమస్యలు ఎదుర్కొంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికోసం ఇలాంటి ఉచిత గుండె వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గుండె వ్యాధిగ్రస్తుల సమస్యలను పరిష్కారం చూపే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గుండె సంబంధిత సమస్యలు ఏవి వచ్చినా కూడా నా దృష్టికి తీసుకొస్తే అనంతపురం సవేరా హాస్పిటల్ సిబ్బంది యాజమాన్యంతో సంప్రదించి ఆపరేషన్ అవసరమైన వారికి ఆపరేషన్లు మందులతో నయమయే వైద్యాన్ని మందులను కూడా వారికి అందిస్తాను అని అన్నారు. అదేవిధంగా నేను మారుమూల గ్రామాలకు వెళ్లి ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపిన వెంటనే నాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్స్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు అనంతరం కిమ్స్ అవేర్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేపించుకొని వారి స్వగ్రామం బడన్నపల్లి గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న అనంతమ్మ మరియు రమణమ్మ అనే మహిళలను వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపిన నిడిమామిడి విష్ణు నారాయణ కు బడానపల్లి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు సిపిఐ నాయకులు విజ్ఞప్తి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులు నిలిపివేసి... పదివేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో కాలువను వెడల్పు చేయాలని సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న జిల్లాకు హంద్రీ నీవ ద్వారా త్రాగునీరు సాగునీరు అందించాలని డిజైన్ చేశారని ,ప్రస్తుతం వస్తున్న నీరు వల్ల త్రాగునీరుతోపాటు భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల క్రింద ఆయకట్టుకు నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం వస్తున్న 40 టీఎంసీలకు లకు ఉన్న కాలువను కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో పదివేల క్యూసెక్కులకు కాలువను పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కానీ ఆ హామీని అమలుపరచకుండా ప్రస్తుతం జీడిపల్లి నుండి కాలువను లైనింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లా రైతాంగము ప్రజలలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఇప్పటికింకా ఆయకట్టుకు నీరు ఇవ్వకుండా కేవలం కాలువకు మాత్రమే నీరు ఇస్తున్నారు అన్నారు పిల్ల కాలువలు కూడా ఏర్పాటు చేయలేదు కానీ ఈ నీరును ముందుకు తీసుకుపోవడం అంటే జిల్లా ప్రజలకు అన్యాయం చేయడమే అన్నారు ఎక్కువగా రాప్తాడు నియోజకవర్గం లో 75 వేల ఎకరాలకు ఆయకట్టు ఉన్న ఉపయోగము లేకపోవడమే గాక కాలువ కింద భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు జిల్లా ప్రయోజనాలు పూర్తి అయిన తర్వాతనే లైనింగ్ కానీ కాలువ ముందుకు నీరు పంపితే బాగుంటుందని అందుకోసమే ముందుగా కాలువను 10 వేల క్యూసెక్కులకు పెంచాలని ఆయకట్టు నీరు ఇవ్వాలని ఇచ్చిన తరువాత నీరు ముందుకు తీసుకొని పోయి జిల్లాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది లేకపోతే వరుస కరువలతో ఇబ్బందులు పడుతున్న రైతులు పంటలు పండక అప్పుల భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇలాంటి జిల్లాకు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను రైతులను కలుపుకొని ఉద్యమాలకు శ్రీకారం చుడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ ,సహాయ కార్యదర్శి జి శ్రీకాంత్ ,రైతు సంఘం నాయకులు బుల నగేష్ ,నియోజకవర్గ కార్యదర్శి ఏ ధనుంజయ ,సిపిఐ నాయకులు దుర్గాప్రసాద్, రైతు సంఘం నాయకులు వెంకట్రాముడు, ఆంజనేయులు, పి వెంకట్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ వి ఎఫ్‌ల పేరుతో ఘరానా మోసం

**-సద్గుణ ఫెర్టిలిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి**

**- జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సద్గుణ ఫెర్టిలిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఐవిఎఫ్ ల పేరుతో ఘరానా మోసానికి పాల్పడుతోందని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం ఐరన్ బ్రిడ్జి సమీపన ఉన్న ఈ హాస్పిటల్ లో మూడు సంవత్సరాలుగా లక్షలకు లక్షలు డబ్బులు కట్టించుకుని పిల్లలు పుట్టడానికి ఐవిఎఫ్ చేయకుండా తిప్పుకుంటున్నారని బాధితులు తమ వద్ద వాపోయారన్నారు. బాధితుల పక్షాన తాము నిలుస్తామని, డి ఎం హెచ్ ఓ కలగజేసుకుని తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బాధితులు గంగాధర్ కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.




# తుమ్మల సత్యకు చిన్నారులు ఘన నివాళి..

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే మాతృమూర్తి సరస్వతమ్మ....**



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబానికి అత్యంత ఆప్తుడు, పరిటాల రవీంద్ర వీరాభిమాని తుమ్మల సత్య ఇటీవల మరణించారు. తుమ్మల సత్య మరణానికి చింతిస్తూ సోమవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాతృమూర్తి సరస్వతమ్మ మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలసి అయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాతృమూర్తి సరస్వతమ్మ మాట్లాడుతూ సత్యపరిటాల కుటుంబం మరియు తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, ప్రతి సంవత్సరం నిర్వహించే పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకొని వెంకటాపురం లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేవాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తుమ్మల సత్య చిత్రపటానికి వెంకటాపురం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్థులు నివాళి అర్పించడం జరిగింది.

## ఉద్యోగ, ఉపాధి

# అవకాశాల కోసం యువత ఉద్యమించాలి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 20జిల్లా మహాసభలు జనవరి 7 తేదీన రాయదుర్గం పట్టణం నిర్వహించడం జరుగుతుందని,జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఐవైఎఫ్ నాయకత్వం నిరుద్యోగులు రావాలని తరలిరావాలని ఆయన కోరారు. స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు18 వ ఏఐవైఎఫ్ నగర మహాసభలు నిర్వహించారు. నగర మహాసభలకు ఏ ఐ వై ఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, రమణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ అధ్యక్షులు ఆనంద్ జిల్లా ఉప్ప అధ్యక్షుడు మోహన్ కృష్ణ, దేవ పాల్గొన్నారు. ముందుగా జాఫర్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న తప్పుడు వాగ్దానాలతో బీజేపీ ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. కులం, మతం పేరుతో విద్యార్థులు, ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. “దేశంలో ఇరవై ఎనిమిది లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయినీ పెట్టుబడిదారీ వ్యవస్థ సహజ లక్షణం నిరుద్యోగం అన్నారు రూ.5 వేల కోట్లకు పైగా ఆస్తులు, వనరులను కూడబెట్టిన ‘అచ్చే దిన్’ బీజేపీకి వచ్చిందన్నారు. కోట్లు సంపాదించడం ప్రారంభించిన చేతినిండా పెట్టుబడిదారులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఉపాధి అవకాశాలు లేక జిల్లాల నుండి వలసలు పోతున్నారని. నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలు వలసలకు పోయి చాలీచాలని జీతాలతో ఒక పూట తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దేశంలో పాలకవర్గ విధానాల వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందని, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. యువతకు ఉపాధి దొరకకపోవడంతో దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి అని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ... రాయదుర్గంలో నిర్వహించబడుతున్న ఏఐవైఫ్ 20 జిల్లా మహాసభల్లో రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని , ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. జరుగుతుందని తెలియజేశారు. అనంతరం అనంతపురం ఏఐవైఎఫ్ నగర నూతన కమిటీ అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు సురేంద్ర, గణేశ్,నగేష్ సహాయ కార్యదర్శులు రాంబాబు ముజీర్ కోశాధికారిగా అశోక్ తో 31 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లీ పీరా, ఏఐవైఎఫ్ మాజీ నగర అధ్యక్ష కార్యదర్శులు గాదిలింగప్ప, చాంద్బాషా, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** 12 14 మినిమమ్ రద్దుచేసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపుమేరకు సత్యసాయి జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరసన అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భవన , నిర్మాణ కార్మికులు సుదీర్ఘ పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా 1214 మెమోను తీసుకురావడం బాధాకరమన్నారు. ప్రధానంగా నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పెళ్ళికి, కాన్పుకు, అంగవైకల్యానికి, సహజ మరణం, ప్రమాద మరణం, అన్ రిజిస్టర్డు మరణాల అంత్యక్రియలకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందేది, అయితే పై మోమో వల్ల 5 సం?లలో ఒక్క కార్మికునికీ న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగం నిర్మాణ రంగానిదే ఇలాంటి రంగానికి ప్రధాన వనరు అయిన ఇసుకను పేద, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షలా ధరను పెంచడం, ముడి సరుకుల ధరల విషయంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల నిర్మాణ రంగం కుదేలైంది. గడచిన 5 సం?లలో కార్మికులు అనేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ప్రధాన నాయకత్వం అనేక బహిరంగ సభలలో ఇసుకను ఉచితంగా ఇస్తాం, ముడిసరుకుల ధరలను నియంత్రిస్తామని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా గత




5 సం?ల పెండింగ్ క్లెయిమ్లకు నిదులు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుండి పక్కదారి పట్టించిన రూ.1281 కోట్లను తిరిగి వెల్ఫేర్ బోర్డుకు చెల్లించి, నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర కార్మిక సంఘాల తరుపున విజ్ఞప్తులు, వినతులు చేసినా ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున మా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి ముత్యాలు, యూనియన్ నాయకులు కొండా వెంకటేష్ రమాదేవి నాగమణి శ్రావణి, స్వర్ణ లత రమాదేవి వెంకటేష్, బాబయ్య తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర దుమారం రేపుతున్న డ్రైవర్ రాఘవ మిస్సింగ్ కేసు

**- రాఘవ కుటుంబానికి అండగా నిలిచిన రజక సంఘం నాయకులు**

**- రాఘవ కుటుంబంనకు న్యాయం చేయాలని నార్పల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**నార్పల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంనకు చెందిన డ్రైవర్ రాఘవ మిస్సింగ్ కేసు తీవ్ర దుమారం రేపుతోంది.అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల సీఐ కౌలుట్లయ్య,నార్పల ఎస్ఐ సాగర్ ఆధ్వర్యం లో రెండు బృందాలను ఎర్పాటు చేసి రాఘవ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలియజేశారు. మరో వైపు నార్పల మండల కేంద్రంనకు చెందిన డ్రైవర్ రాఘవ గత మూడురోజుల క్రితం అదృశ్యం కావడంతో సోమవారం రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య తదితరులు రాఘవ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.రాఘవను వెంటనే వెతికి పెట్టాలని మరియు రజక రాఘవ కుటుంబంనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నార్పల పోలీస్ స్టేషన్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవ శనివారం రాత్రి 7 గంటలకు కొందరు బెదిరించడంతో రాఘవ ఇంటి నుండి వెళ్లిపోయాడని ఇంతవరకు ఆచూకీ దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నార్పల గ్రామంలో కొంతమంది వ్యక్తులు రాఘవను బెదిరించి దౌర్జన్యం చేసి అప్పులు చేసి నిర్మించుకున్న కాంప్లెక్స్ లో తన ప్రమేయం లేకుండానే తాము చెప్పిన వారికే రూములు కేటాయించాలని కొంతమంది బెదిరించారని అన్నారు. ఆ బెదిరింపుల కు భయపడి రాఘవ ఇంటినుండి వెళ్లిపోయాడని ఇంతవర కు



అచూకి లభ్యం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాఘవకు ఏమైనా జరిగితే వారి కుటుంబ సభ్యులకు దిక్కు ఎవరని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి బెదిరింపులు సమంజసం కాదని ఇప్పటికైనా దౌర్జన్యపరులపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు నిరుపేద రజక రాఘవ కుటుంబానికి నార్పల మండల ప్రజలందరూ అండగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప,జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణప్ప,నార్పల గౌరవ అధ్యక్షులు పెద్ద బయన్న, చిన్న బయన్న,పాపన్న,భాస్కర్ ,శేఖర సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, పెద్దన్న పాల్గొన్నారు.

# అదాని కంపెనీల అవినీతి పై దర్యాప్తు చేయాలి

**రాయదుర్గం మేజర్ న్యూస్ :** డిమాండ్స్ డే లో భాగంగా అదాని గ్రూపు కంపెనీల పై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేయించాలని కోరుతూ సీపీఐ నాయకులు సోమవారం స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్ మాట్లాడుతూ విద్యుత్ ఒప్పం దాల్లో 4 రాష్ట్రాలకు రూ. 2,100 కోట్లు అదాని ఇచ్చిన లంచాల్లో మన రాష్ట్రంలో గతం లో అధికారంలో ఉన్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి రూ.1750 ఇచ్చినట్లు వచ్చిన ఆరోపణ లపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాలు క్రోని క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడం లో కేంద్ర ప్రభుత్వం పాత్ర పై కూడా దర్యాప్తు చేయాలని, అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్ లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటు లో చర్చ జరపాలని ,సాయుద బలగాల ప్రత్యేక రక్షణ చట్టం పిఎఫ్ఎస్ పిఎ ను ఉపసంహరించాలి, అధిక ధరలను అరికట్టాలని , నిరుద్యోగ సమస్యలను రూపుమాపి ఉద్యోగ



ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్లు రూపాయలు మేర విద్యుత్ చార్జీల భారం మోపబడడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందన్నారు . కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దుర్గన్న, భారత జాతీయ మహిళా సమాఖ్య రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి, వ్యవసాయ కార్మిక సంఘం రాయదుర్గం తాలూకా అధ్యక్షులు నాగరాజు , నాయకులు వన్నూరుస్వామి , జమ్మన్న , పెద్ద బాలయ్య ,శంకర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గత వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. మట్కాకు సంబంధించి 2 కేసులు నమోదు చేసి ముగ్గుఇద్దరిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 1,03,150/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 12 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 41 మందిని అరెస్టు చేసి రూ. 87,850/- నగదు సీజ్ చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 7272 కేసులు నమోదు చేశారు. రూ. 16,72,255/- లు ఫైన్స్ వేశారు. బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 404 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 89 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రతను పోలీసులు చేపట్టారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి..

**- నివాళులర్పించిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, సిరాజుద్దీన్**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య 56వ వర్ధంతి సభ స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంత పురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ .సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. ఏపీటీఎఫ్ ఉద్యమ నిర్మాత , త్యాగధనుడు ఉపాధ్యాయ సంక్షేమం కోసం, సమ సమాజం కోసం నిరంతరం శ్రమించిన కృషీవలుడు చెన్నుపాటి లక్ష్మయ్య అని కొనియాడారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగ ని పోరాటం చేసిన ఆయన స్ఫూర్తితో ఏపీటీఎఫ్ చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయ సాధనకు పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి నరేష్, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి, రమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప, జిల్లా నాయకులు హనుమంతు, మదన్, ఓబులేసు, ఆంజనేయులు, రంగనాయకులు, మహేష్, సుహైల్, మన్సూర్, ఫక్రుద్దీన్, యాకూబ్, సాదిక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట

అనంపతురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ 25 వ వార్షికోత్సవం పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ నగరంలోని స్థానిక ఏ జి చర్చిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర తొలి బడ్జెట్ సమావేశంలో కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే రూ. 151 కోట్లు క్రైస్తవుల మైనార్టీ సంక్షేమం కోసం ఇవ్వడాన్ని బట్టి ఇది మంచి ప్రభుత్వమని తెలిపారు. పాస్టర్లకు ,మ్యారేజ్ లైసెన్స్ మూడు సంవత్సరాలు ఉన్న కాలాన్ని 10 సంవత్సరాలు చేశాడని గుర్తు చేశారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్స్ మంజూరు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారన్నారు. జెరూసలేం, విదేశీ విద్య, స్వయం ఉపాధి కొరకు నిధులు కేటాయించ న్నారు.రాబోయే రోజుల్లో క్రైస్తవ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు వస్తాయని ఈటె స్వామిదాసు అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నుండీ పాస్టర్స్ పాల్గొన్నారు.





## ఎన్ఎస్‌యుఐ నేషనల్ సెక్రటరీ రాజ్ సంపత్ జయంతి వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని సద్భవన్ సర్కిల్ వద్ద ఎన్ ఎస్ యు ఐ నేషనల్ సెక్రటరీ స్వర్గీయ రాజ్ సంపత్ 31 జయంతి వేడుకలను రాజ్ సంపత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ అభినందనలు రా సంపత్ మిత్ర బృందం మాట్లాడుతూ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి జాతీయ నాయకుడిగా,విద్యార్థి నాయకుడిగా న్యాయవాదిగా ఎరిగిన రాజ్ సంపత్ ఇటీవల దారుణ హత్యకు గురికావడం చాలా బాధాకరమంటూ రాజ్ సంపత్ చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వంశి క్రిష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి, ఎమ్ యస్ యప్ రవికుమార్, అడ్వకేట్ రాఖీ బ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం, లోకి, కిరణ్, గణేష్, ఆదిల్ భాష ,డాక్టర్ శ్రావణి తదితర నాయకులు రాజు సంపత్ అభిమానులు పాల్గొన్నారు.

## పెడబల్లి ప్రాజెక్టులో మృతదేహం



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెడబల్లి ప్రాజెక్టు లో అమృతదేహం లభ్య మైనట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికులు తెలిపిన వివరా ల మేరకు పోలీసులు చేరుకొని మృతదే హాన్ని బయటకు తీయగా గాండ్లపెంట మండలంలోని కురుమామిడి పంచాయతీలోని గుట్ట కింద పల్లికి చెందిన లక్ష్మీ రెడ్డి అనే వ్యక్తిగా గుర్తించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పేద మహిళలకు చీరల పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగర శివారులోని చిన్మయినగర్ పంచాయతీ కళాకారుల కాలనీ రేమా ప్రార్థన మందిరంలో సంఘు కాపరి రెవ వి మనష్షే అధ్యక్షతన బ్రదర్ ప్రియవర్ధన్ , సాఫ్టవేర్ సిస్టర్ మౌనిష , అసిస్టెంట్ మేనేజర్ యూనియన్ బ్యాంకు హైదరాబాద్ బ్రదర్ జీవన్ పురుషోత్తం , సిస్టర్ మేరి ప్రభావతి రిటైర్డ్ హెడ్ నర్స్ సభ్యులు సోమవారం చర్చిలో సంఘ సభ్యులైన 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మన టిడిపి యాప్‌లో ప్రతిభకు ప్రశంసా పత్రం అందజేసిన ఎమ్మెల్యే



అనంతపురం రూరల్ న్యూస్: మన టిడిపి యాప్ లో టాప్ పర్ఫామెర్ ప్రశంస పత్రాన్ని అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి టీడీపీ నాయకులు ఎడపల్లి మంజు సోమవారం టిడిపి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నుంచి అందుకున్నారు. టిడిపి యాప్ ద్వారా సోషల్ మీడియా పోస్టులు ప్రజలను చైతన్యవంతులు చేసి, కుటుంబ ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో చొరవ చూపిన మంజును పరిటాల సునీతమ్మ అభినందించారు. భవిష్యత్తులో మరింత చురుగ్గా పనిచేయాలని మంజు కు సూచించారు.

## మడకశిర పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల నిరసన..



మడకశిర మేజర్ న్యూస్: ఓ తండ్రి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో జరిగినది బాధితుడు జయరాం మాట్లాడుతూ.. మేము 19వ వార్డు బేగార్లపల్లి లో నివాసం ఉంటున్నామని తెలియజేస్తూ శుక్రవారం నుంచి తన 16 సంవత్సరాల కూతురు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసినాము.కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డానని తెలియచేశారు అనంతరం పోలీస్ స్టేషన్ ఎదుట బంధువులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు దీంతో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వండని వెంటనే చర్యలు తీసుకుంటామని బాధితులతో సిఐ తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికులందరికి సమాన వేతనాలు ఇవ్వాలి

**- ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికులందరికి వ్యత్యాసాలు లేకుండా సమాన వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ధర్నాలో రాజారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గత,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందాయన్నారు. ప్రజాప్రతినిధులు కూడా కార్మికులను పట్టించు కోవడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అనేక హామీలు ఇస్తూ సమ్మె నాటికి అనేక హామీల నెరవేరుస్తానని చెప్పినప్పటికీ ఐదు సంవత్సరాలలో కార్మికులకు చేసిందేమి లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి సుమారు 6 నెలలవుతున్న సమ్మె కాలంలో ఇచ్చినటువంటి మినిట్స్ లో ఉన్న ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఒక మనిషి భూమ్మీద జీవించడానికి రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగర జనాభా దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్య ను పెంచాలని, కార్మికులకు పని భారం తగ్గించాలని. ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి చిరంజీవి, జిల్లా కోశాధికారి వేణుగోపాల్, నగర కోశాధికారి శివకృష్ణ, జిల్లా నాయకులు నాగేంద్రబాబు, రామాంజ నేయులు, ప్రసాద్, దేవమ్మ,రఫీ,సరస్వతి లక్ష్మీదేవి, సుజాత,రవి, హాసెన్,మాధవ,రాముడు రామాంజనేయులు, వరలక్ష్మి, సమీర్ భాష, వెంకట్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో జనసేనను బలోపేతం చేయాలి...

**- జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి...**

**- కళ్యాణదుర్గం శ్రేణులకు జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ పిలుపు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి కళ్యాణదుర్గం నియోజకవర్గం లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని జనసేన జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం రాంనగర్ కార్యాలయంలో కళ్యాణ్ దుర్గం జనసేన నాయకులు టీసీ వరుణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వంలో కళ్యాణ్ దుర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి టీసీ వరుణ్ చర్చించారు. అహుడా పరిధిలో అభివృద్ధికి బాటలు వేస్తామని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ సూచించారు. అదేవిధంగా జనసేన పార్టీలో త్వరలో జరగనున్న చేరికల గురించి కళ్యాణదుర్గం నియోజకవర్గ నాయకులు అధ్యక్షులు టిసి వరుణ్ తో చర్చించారు. కార్యక్రమంలో జనసేన కళ్యాణ్ దుర్గం నాయకులు జిల్లా కార్యదర్శి గవర్నమెంట్ హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ లక్ష్మీ నరసయ్య , జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్, ముఖ్య నాయకులు గంగరాజు, మైనార్టీ నాయకుడు రూహుల, నవీన్, జనసేన వీర మహిళలు మమత, కల్పన పాల్గొన్నారు.

## జీతాల పెంపుపై కక్కలపల్లి గ్రామ పంచాయతీ కార్మికుల హర్షం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న కార్మికులు తమ జీతాలు పెంపుపై హర్షం వ్యక్తం చేశారు. కార్మికులందరూ సోమవారం పంచాయితీ కార్యాలయానికి వెళ్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి హిదయాతుల్లాకు జీతాలు పెంపు కోసం అనేక మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పెంచేందుకు కృషి చేసేందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న తమకు గత సంవత్సరం మాకు రూ.12వేలు ఇచ్చేవారని, ప్రస్తుతం జిల్లా పంచాయితీ అధికారి రూ.13 వేలుకు జీతం పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. పంచాయితీ కార్యదర్శి హిదయతూల్లా పంచాయితీ కార్మికులకు రూ.12 వేల నుండి రూ.13 వేలు వరకు పెంచడంతో పాటు 2024 మార్చి నుండి డిసెంబర్ ఆరియర్స్ కూడా కార్మికులకు విడుదల చేసినట్లు తెలిపారు.

# పక్షవాతంతో బాధపడుతున్న దుర్గం శ్రీరాములు పింఛన్ మంజూరు చేయండి..

**- ఎమ్మార్పీఎస్ పుల్లప్ప**



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం దుర్గం గ్రామంనకు చెందిన శ్రీరాములు పక్షపాతం వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగాపురం పుల్లప్ప తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాములు పక్షపాతం వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న అధికారులు కనీసం జాలీ కూడా చూపించక పోవడం దురదృష్టకరమని తెలియజేశారు. ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వెంటనే ఫించన్ మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్న కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి నిరుపేదలు నరకం చూస్తున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.శ్రీరాములు ఎన్నిమార్లు అధికారులను వేడుకున్న ఇప్పటి వరకు ఫించన్ అందించక పోవడం దురదృష్టకరమనీ తెలియజేశారు. శ్రీరాములు కాలికి కూడా తీవ్రమైన గాయంతో బాధపడుతున్నారని ఆయనను తమ ఎమ్మార్పీయస్ నాయకులే ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యం చేయించి పంపించామని తెలిపారు. డాక్టర్ శ్రీరాములుకు సహాయంగా చేతికర్రను అందించారని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీయస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు తాగునీటి కుళాయిలు, మరుగుదొడ్లు వెంటనే నిర్మించండి

### జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్, మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని నరసాపురం గొల్లలదొడ్డి గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్ పర్యటించారు. నరసాపురం గొల్లలదొడ్డి గ్రామంలో తాగునీటి సమస్య జనసేన దృష్టికి తీసుకువచ్చిన జనసేన నాయకులు మురళి మోహన్ మరియు గ్రామ ప్రజలు గొల్లలదొడ్డి గ్రామంలో గత కొన్ని నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పైప్ లైన్ ఏర్పాటు చేశారని ఇంటింటికి కొలాయి సౌకర్యం కల్పించలేదని వెంటనే కొళాయిలు వేయించాలని తెలియజేశారు. తాగునీటి మోటార్ సౌకర్యం ప్రైవేట్ వ్యక్తులు ఆధీనంలో ఉండడంతో వారు ఎప్పుడైనా కనెక్షన్ తీసేస్తే గ్రామ ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటారని వెంటనే కొళాయి పైప్ లైన్ కు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కనీస అవసరాల కోసం గ్రామ సభ నుంచి కలెక్టర్ గ్రీవెన్స్ వరకు ప్రజలు మురళి ఆధ్వర్యంలో వివిధ అధికారులకి అలాగే కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినా కూడా ఇంటింటికి కొలాయి, స్కూల్ కి టాయిలెట్స్, పంచాయితీ బోర్ కి ట్రాన్స్ఫార్మర్ వెయ్యటం గాని ఇప్పటివరకు అధికారులు చేయలేదన్నారు. వెంటనే పంచాయతీ నిధులతో త్వరగా పనులు పూర్తి చేయాలని, చేయకపోతే జనసేన పార్టీ తరఫున పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని, అదేవిధంగా గ్రామంలో పాఠశాలలో ఇప్పటివరకు మరుగుదొడ్లు నిర్మించలేదని గ్రామస్తులు తెలపడంతో వెంటనే మరుగుదొడ్లు కూడా నిర్మించాలని పంచాయతీ అధికారులకు తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన్న, ప్రజల్లో ఉండే పార్టీ అని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధీర్, ఉరవకొండ, వజ్రకరూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కేశవ్, నాయకులు మురళి, శేఖర్, రవికుమార్ నాయక్, మణికుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య

### - సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున



**కూడేరు, మేజర్ న్యూస్** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలురైతుల పట్ల అవలంబిస్తున్న విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున మాట్లాడుతూ రైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. రైతులు మద్దతు ధరకు (ఎంఎస్పి) చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని దీనిని సిపిఐ పార్టీ ద్వారా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఆలాగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టు పడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా బిజెపీ పార్టీ పారిపోతోంది అన్నారు. గౌతమ్ ఆదాని అక్రమాలపై అమెరికా ఎఫ్‌బిఐ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఆ నివేదికలో 4రాష్ట్రాలకు ముడుపులు చెల్లించినట్లు పొందు పరచడం జరిగిందన్నారు. గౌతమ్ ఆదానికి బినామీగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఆదానిలపై అలాగే ముడుపులు తిచుకున్నవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భయపడుతోం దన్నారు. మణిపూర్ లో అత్యాచారాలు, హత్యలు, మానభంగాలు ఎక్కువ అవ్వడంతో శాంతిభద్రతలు క్షీణిస్తోందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో ఒకే పార్టీ ఉంటే అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టీని గెలిపించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటీలపై మారణ హోమం జరుగుతోందన్నారు. మణిపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని సిపిఐ పార్టీ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉత్తరప్రదేశ్ లో మసీదుల కింద శివాలయాలు ఉన్నాయని ప్రజల మధ్య మత ద్వేషాలు రెచ్చగొడుతున్నారు. స్వాతం త్రం వచ్చిన తర్వాత మంది రాలు, మసీదులు యధా విధంగా ఉంచాలని చట్టం చెప్పినా బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కావున ఈ బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీగా ఈ ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని సోమవారం విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ నాయకులు దస్తగిరి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి మరియు సిపిఐ నాయకులు రహీం, సిపిఎం నాయకులు అనిమిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల పై 15,485 కోట్లు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం మే చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ సర్దుబాటు చార్జీలను వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడు, ఈరోజు ఏపీ సీఎం గా పదవిని అలంకరించిన తర్వాత విద్యుత్ సర్దుబాటు చార్జీలను విషయాన్ని గాలికి వదిలేసి ఆదాని, పిఎం మోదీ కనుసన్నల్లోనే మెదుగుతూ సర్దుబాటు చార్జీలు రాష్ట్ర విద్యుత్ వినియోగదారులపై మోపుతున్నారు. అదేవిధంగా పామిడి మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలు ఎక్కువ సమయాలలో ఉన్నాయి, దీనిని ముందుగానే దినపత్రికల ద్వారా విద్యుత్ వినియోగదారులకి, విద్యుత్ అధికారులు పత్రికల ద్వారా తెలపాలని, అదేవిధంగా ట్రాన్స్ఫారంలు మరియు ఇతర విషయాలలో చిన్న మొత్తాలను అధికారులు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అటువంటివి లేకుండా చూడాలని మరియు స్మార్ట్ మీటర్లు ఇండ్లకు బిగించే ముందు ముందస్తు ఇంటి యజమానితో స్మార్ట్ మీటర్లు మా ఇంటికి బిగించండి అని, ఇంటి యజమానితో సంతకాలు తీసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా రైతులకు ట్రాన్స్ఫర్లు కావాలంటే స్మార్ట్ మీటర్లు మాకు అంగీకారమే అని రైతుల నుండి ఉత్తరాలు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. కావున విద్యుత్ ఏడి నియోజకవర్గంలో ఇటువంటి సమస్యలు లేకుండా చూడాలని నాయకులు మాట్లాడటం జరిగింది. అనంతరం విద్యుత్ ఏఈకి సమస్యలతో కూడినటువంటి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడప్ప, నాగయ్య, చైతన్య కాలనీ, వీకే కాలనీ, మహిళలు, పురుషులు మరియు సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన...



**మడకశిర మేజర్ న్యూస్**:మడకశిర మండల పరిధిలోగల ఏఆర్ రొప్పం గ్రామం లో గల జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మరియు ఎంఈఓ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు మరియు అక్కడికి విచ్చేసిన తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తో పాటు ఎంఈఓ భాస్కర్ , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న అనంత, మెట్టు

**కనేకల్లు, మేజర్ న్యూస్** : కణేకల్ మండలం కేంద్రంలోని వైసీపీ సీనియర్ నాయకుడు ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి తమ్ముడు తుకారామిరెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాయదుర్గం వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాజరై నూతన వధువరులను సుఖసంతోషాలతో వర్ధిల్లాలి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, మాజీ విఎస్సి హెచ్ చైర్మన్ హనుమాపురం తిమ్మప్ప చౌదరి, మారంపల్లి మారెన్నా, పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, బద్రీనాథ్, మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగమలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

### సిపిఐ పట్టణ సమితి నాయకుల డిమాండ్

### తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**రాయదుర్గం, మేజర్ న్యూస్**: ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలాలు లేని స్థలాలు లేని బుడగ జంగమ కులస్తులకు ఇంటి స్థలాలు ఇచ్చి , ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని బుడగ జంగం కులస్తులతో కలిసి సీపీఎం పట్టణ కార్యదర్శి కొట్రేష్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టణంలో ని 40 కుటుంబాల వారికి న్యాయం చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ చిట్టిబాబు సర్వే నెంబర్ 158లో స్థలం ఉంది .. అక్కడ వెళ్లి చదును చేసుకోవాలని సూచించారు. ఆ స్థలం లో వారు బొంతలతో డేరాలు వేసుకుని జీవనం చేస్తున్నారన్నారు. అయితే ఈ మధ్య కాలంలో కొంతమంది వ్యక్తులు ఆ స్థలం మాది అంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. కావున బుడగ జంగమల సమస్యను పరిష్కరించాలని కోరారు . అనంతరం వారు తహసీల్దార్ నాగరాజు కు , మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి , ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న , వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు ముత్రాసి నాగరాజు , బేడ బుడగ జంగమ కులస్తులు నాగయ్య ,జమ్మన్న , పెద్ద బాలయ్య ,వన్నూరుస్వామి , ఆనంద్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకారంలో లేపాక్షి వీరభద్రస్వామి



**లేపాక్షి, మేజర్ న్యూస్** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన లేపాక్షి వీరభద్ర స్వామి దేవా ఆలయంలో సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామికి ప్రత్యేకంగా విశేషంగా పూజలు చేశారు. అదేవిధంగా స్వామివారికి దీపాలు వెలిగించి వారి భక్తిని చాటుకున్నారు. ఆలయంలో అభిషేక అర్చనలు తీర్థ ప్రసాద వినియోగము మహా మంగళహారతి తదితర కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు.

# ప్రాణహాని ఉంది... రక్షణ కల్పించండి

## – ఎస్పీకి మహిళ ఫిర్యాదు




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** హెడ్‌కానిస్టేబుల్ ఎస్. రామకృష్ణ నుండి ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించాలని నగరానికి చెందిన పి. నాగరత్న సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మీడియాతో నాగరత్న మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ రామకృష్ణ 2020వ సంవత్సరము పెద్దల సమక్షంలో తనను తాడిపత్రిలో వివాహం చేసుకున్నారని, అయితే కొన్ని నెలలు మాత్రమే బాగా చూసుకుని తరువాత నన్ను చిత్రహింసలకు గురి చేస్తూ, పట్టించుకోవడంలేదన్నారు. పోలీస్ వారికి ఎన్నోసార్లు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోకుండా తన భర్త పోలీసుగా పనిచేస్తున్నారని.. నా విజ్ఞప్తిని పట్టించుకోలేదన్నారు. హెడ్ కానిస్టేబుల్ తనకు ముందే పెళ్లయిన సంగతి తెలుపకుండా తనను పెళ్లి చేసుకొని తన జీవితాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నోసార్లు తనకు తన భర్తకి గొడవలు అయ్యాయని అయితే తనకు న్యాయం చేయాలని ఎస్పీ ని కోరారు. తన భర్త హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ నువ్వు ఎవరికైనా చెప్పినావంటే తనను చంపేస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఉన్నత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని ఎస్పీని కోరింది.